Sri G Raja Ram -That may be true The Revenue Divisional Officer is supposed to be conversant with the accounts But in this case, he is not technically conversant He has been under the administrative control of the Revenue department We have asked the Revenue Department to take action for the irregularities committed by him The Revenue Department is taking care of it

Sri A Sreeramulu —What is the provocation that made the R D O to write a note order without going through the file ? Can he be left so lightly ?

Sri G Raja Ram - The irregularities are brought to the notice of the Government by the Accountant General Therefore, to take disciplinary action against him the Finance Department requested the Revenue Department because he is under the direct control of the Revenue Department

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి —గంగులు కడం ఫైరింగ్ విషయములో సస్పెన్షన్‌లో వున్నారు ఆ గంగులుగారి అధ్యక్షుడు, వారే అయితే సస్పెన్షన్‌లో వున్న వ్యక్తిపైన ఏ రూపములో చర్య తీసుకొనగలరు ? నోట్ ఆర్డర్స్ ఇస్యూ చేశారన్నారు డిస్ట్రిక్ట్ ట్రెజరీ ఆఫీసు పెట్టిన నోట్‌ని చదువుకొని చేయకుండా ఆమర్దాతో ఇతరులకు సహాయపడాలనే ఉద్దేశ్యముతో ఈ పని చేశారు అని స్పష్టముగా కన్పిస్తున్నది ఫుల్ ఫైల్ లేకుండా నోట్ ఆర్డర్ ఎట్లా ఇస్యూ చేశారు ?

(శ్రీ జి రాజారాం —తప్పు చేశారని నేరము మోపి విచారణ చేయాలని శిక్షించాలని అడుగుతున్నాము

(శ్రీ కడియాల ప్రభాకరరావు —రూల్స్ గురించి శ్రీరాములుగారు బాగా తెలిసినవారు ఆర్ డి ఓ కావలసినవారు అక్కౌంట్సులో పరీక్ష పాస్ అయి వుండాలి లేకపోతే వారు యు డి సి కూడా కావడానికి అర్హత వుండదు అక్కౌంట్స్ రాని పరిస్థితులలో వారికి ఆర్ డి ఓ పదవి ఎట్లా యిచ్చారు? వారు ఈ రూల్స్‌తో కన్వర్సెంట్‌గా లెరు అక్కౌంట్స్‌తో కన్వర్సెంటుగా లెనివారికి ఆర్ డి ఓ పోస్ట్ ని హోల్డ్ చేసే అర్హత వున్నదా?

(శ్రీ జి రాజారాం —ప్రొమోషన్ యిచ్చేవారు యిచ్చారు వారు ఆర్ డి ఓ గా వున్నారు తప్పు చేశారు శిక్షించాలని చెబుతున్నాము

Mr, Speaker — Questions and Answers are over

PRIVILAGE MOTION

re Derogatory remarks made by the Chief Minister against Sri M Omkar, M L. A

(Sri M Omkar Rose up)

Mr Speaker — I am coming to that Regarding your Privilege Motion, Mr Omkar, I have carefully gone through as well as the proceedings on this matter I have come to the conclusion that there is no prima facie case so as to send this matter to the Committee on Privileges Therefore, I disallowed your privilege motion

(Sri Omkar rose up again)

Mr Speaker — So far as your privilege motion is concerned, that has been disallowed What is it that you want to say

(శ్రీ యమ్ ఓంకార్ —అధ్యక్ష ఈ విషయములో కనీసము మీరు స్టేటుమెంటు చదవకుండానే డిస్‌అలౌ చేస్తున్నామని ప్రకటించారు సభాహక్కులను కాపాడవలసినవారు మీరే మీ చేతుల్లో విశాల అధికారాలు, విచక్షణాధికారాలు వున్నవి వాస్తవమైన విషయము ఒక్కటే ఇది డైరెక్టుగా వ్యక్తిగతముగా నాకు సంబంధించిన విషయము కనీసము మామూలు మర్యాదలు

Mr Speaker — I am committing you not to go to the details of the privilege motion as such If there is anything pertaining to you personally, I have no objection

(శ్రీ యమ్ ఓంకార్ —నా పెర్సనల్ విషయమే చెప్పుకొంటున్నాను దాని కే వస్తున్నాను ఇతర విషయాలు సుందరయ్యగారు అఖిలభారత నాయకులు భాపనయ్యగారు పెద్ద నాయకులు వారిని గురించి ఎన్ని అబద్ధాలు వీరు చెప్పినప్పటికి వారు ఖండించారు వారిని అడ్డముగా పెట్టుకొని నన్ను అబద్ధము చెప్పే సభ్యుణ్ణి అని కించపరచుచూచారు ఇతర అంశాలు వున్నవి వాటి మంచి చెడులను వారే తరువాత నిర్ణయము చేసుకొంటారు దానిని అట్లా వుంచుదాము అది వారి గౌరవానికి తగునా కాదా అనేది నిర్ణయించుకొనవలసినది ముఖ్యమంత్రిగారె

అంత పెద్ద నాయకులను అన్నట్లయితే తన గౌరవానికి తగునా కాదా అనేది ముఖ్యమంత్రిగారు తేల్చుకొనవలసినదే నేను దానిలోకి పోవడములేదు ఇక్కడ నన్ను ప్రత్యేకముగా పాయింట్ ఔట్ చేసి మాట్లాడుతున్న సందర్భములో నువ్వు, నువ్వు అనేది తప్ప ఇంకొక మాట లేదు ఆ 'నువ్వు'' అనే మాట వారికి గౌరవమా అనేది వారే నిర్ణయించుకోవాలి అదే సభామర్యాద అనుకొంటే అంతకంటె పది రెట్లు మేము వాడుతాము అంటే అన్నారు పోసీ అనుకొందాము అది వేరు మాట దానితోపాటు నన్ను సుందరయ్యగారితో పోలుస్తూ ఆయన మంచివాడు, 9 40 a m ఈయనలాంటి వాడు కాదు అంటే రాజుగారి పెద్దభార్య చిన్నభార్యలాంటిది కాదు ఆమె మహా పతివ్రత అన్నట్లుగా వుంది ఈ విధంగా చెప్పడం నన్ను కించపరచడం, అగౌరవపరచడం, ముఖ్యమంత్రిగారు గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు, నాలుగున్నర కోట్ల తెలుగు ప్రజానీకాన్ని పరిపాలిస్తున్న ముఖ్యమంత్రిగారు ఇలా ఆనడం సబబా? ఆంధ్రప్రజల దురదృష్టం ఏమిటి ఇప్పటికి కాంగ్రెసు పరిపాలనలో వుంటున్నది గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు నోటితో ''నువ్వు'' ''నువ్వు'' అని సంబోధించడం సుందరయ్యగారు ''నాలాంటివారు కాదు, చాలా మంచివాడు'' అనడం ఎంతవరకు సబబు? ఈవిధంగా నన్ను అగౌరవపరచి, కించపరచి, నేను చెప్పిన విషయాలను విచిత్రంగా చిత్రించడం ఎంతవరకు సబబో గ్రహించండి

శ్రీ జె వెంగళరావు —అధ్యక్ష, తమరు రిజెక్టు చేసిన తరువాత నేను చెప్పేది ఏముంది? సుందరయ్యగారు అఖిల భారత నాయకుడు పెద్దవారు అన్నాను అంతకంటె నేనేమన్నాను?

శ్రీ యమ్ ఓంకార్ —సుందరయ్యగారు అఖిల భారత నాయకుడు అంటే నాకూ సంతోషమే అటువంటి పెద్ద నాయకులు అనని మాటలను అన్నట్లుగా ఇక్కడ చెప్పి నన్ను అబద్ధీకుణ్ణి చేయాలని చూశారు దాని గురించి నేను ఇప్పుడు మాట్లాడటం లేదు నన్ను కించపరిచి మాట్లాడటం

శ్రీ జె వెంగళరావు —మీరు డిస్ ఎలా చేసిన తరువాత మాట్లాడటం మంచిది కాదు సుందరయ్యగారు ఏమి అన్నారో ఆయనకు తెలుసు, నాకు తెలుసు. ఆయన అలా అనుకోకపోతే నా దగ్గరకు వచ్చే అవసరమే లేదు

మిస్టర్ స్పీకర్ —సభ్యులు చెప్పేది అది కాదు ''రాజుగారి పెద్దభార్య'' విషయం గురించి చెప్పండి (నవ్వు)

శ్రీ జె వెంగళరావు —సుందరయ్యగారు ఎంత గొప్పవారో ఓంకార్‌గారు కూడా అంత గొప్పవారు అని అనటానికి నాకు అభ్యంతరం లేదు

MATTER UNDER RULE 341
re Six-Point Formula

శ్రీమతి జె ఈశ్వరీబాయి —అధ్యక్ష, సిక్స్ పాయింట్ ఫార్ములాపై నేను రూలు 341 క్రింద ఒక నోటీసు ఇచ్చాను

మిస్టర్ స్పీకర్ – మీరు 9-30 కు యిచ్చారు యూజువల్ ప్రాక్టీసు మీకు తెలుసు, నేను సీట్‌కు రాకముందు ఇస్తే This I will immediately send it to the Minister concerned and then take it the next day 9-30 కు యిచ్చి 341 క్రింద నోటీసు అంటే నేనేమి చెప్పాలి ?

శ్రీమతి జె ఈశ్వరీబాయి —రూలు 341 క్రింద చూడండి అరగంట ముందు యివ్వాలి నేను ముఖ్యమంత్రిగారితో మాట్లాడాను, వారు సమాధానం యివ్వటానికి సిద్ధంగా వున్నారు వారిని చెప్పనివ్వండి

శ్రీ జె వెంగళరావు —ప్రెసిడెన్షియల్ ఆర్డర్ రానివ్వండి అది రాకముందే ఏమి చెప్పాలి ? ఈవేళే అంత తొందరేమంది ? డిమాండ్‌కు రిప్లయి చెప్పేటప్పుడు దీనికి కూడా సమాధానం చెబుతారు

శ్రీమతి జె ఈశ్వరీబాయి — దీనికి సెపరేట్ స్టేటుమెంటు చేయాలి ముఖ్యమంత్రిగారే ప్రత్యేకంగా చెప్పాలి

శ్రీ జె వెంగళరావు —డిమాండుకు సమాధానం చెప్పేటప్పుడు ఈ పోర్షన్‌కు సంబంధించి నేనే సమాధానం చెబుతాను

Mr Speaker — We will take it up at the appropriate time. Heavens are not going to fall

Smt J Eswari Bai — This is the burning problem of Telangana

Mr Speaker — I will examine it and if it is a matter to be raised here, I will permit it and you can do it tomorrow

Smt J Eswari Bai —My request is that you must take it up tomorrow, because it is a burning problem

Mr Speaker —I will take it up to-morrow In the meantime you please withdraw

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

(1) re Non-availability of medicines in Guntur General Hospital

శ్రీ ఎన్ వెంకటరత్నం — అధ్యక్షా, ఒక్క గుంటూరు హాస్పిటల్‌కు సంబంధించి మాత్రమేకాదు మొత్తం ప్రభుత్వం హాస్పటల్స్‌కు సంబంధించి ఒక సామెత వుంది, ప్రభుత్వ హాస్పిటల్‌కు వెళ్ళినవాడు తిరిగి రాడు అని అది నిజంకూడా గుంటూరు హాస్పిటలులోకాని, ఇతర ప్రభుత్వ హాస్పిటలులోకాని అక్కడ అవసరాలకు సరిపోయే మందులుకాని, కావలసిన వస్తువులుకాని లేవు బ్యాండేజి గుడ్డలుకాని లేవు ఫినాయిలు లేదు మాట్లాడటానికి సూపరెంటెండెంటు గదికి వెడితే అక్కడ విపరీతమైన దుర్గంధం ఏమిటిది అని వారిని అడిగితే వారేదో

సమాధానం చెప్పారు ప్రతి సంవత్సరము రేట్ కంట్రాక్టును ఇస్తారు వారినుండి టెండర్సు డి యమ్ ఎస్ ఆఫీసుకు పంపించి చాలాకాలమైంది కాని ఇంతవరకూ ఆ కాంట్రాక్టు అంగీకరించారో లేదో తెలియదు ఎస్తువ్రలు సప్లయి కావడంలేదు కనీస అవసర వస్తువులుకూడా సప్లయి కావడంలేదు ప్రభుత్వ హాస్పిటల్స్ పరిస్థితి ఇలా వుంటే రోగులు చచ్చిపోక ఏమిచెస్తారు? దీనిపై మంత్రిగారు స్టేట్‌మెంట్ యివ్వాలని కోరుతున్నాను

శ్రీ ఎస్ పాపిరెడ్డి (కనిగిరి) —గుంటూరు హాస్పిటల్ సర్కారు జిల్లాలలో పెద్ద హాస్పిటల్ అక్కడ ఏదైనా యాక్సిడెంటు కేసు ఎడ్మిట్ అయితే పేషెంటుకు ఇవ్వటానికి గ్లూకోస్‌కాని సలైన్ వాటుకాని దొరకడంలేదు ఒలనొప్పి ఏస్తే ఎ సి బి టాబ్లెట్ బజారునుండి కొనితెచ్చుకోండి అని వ్రాసి యిస్తున్నారు కనీసం సాధారణ మందులుకూడా లేకుండా వుంటున్నాయి కనీసం అటువంటివైనా ఇప్పించటానికి ఆలోచిస్తారా?

Sri K Rajamallu —As per the report received from the Superintendent, Government Hospital, Guntur, all necessary medicines including A P. C tablets and fluids like Saline, Glucose etc are available There is every facility to treat emergency cases. There is adequate supply of essential and basic medicines and materials Thus there will not be any dearth of medicines in that hospital for treating any emergency cases

శ్రీ ఎన్ వెంకటరత్నం —రేట్ కాంట్రాక్టర్సు డిపార్టుమెంటుకు టెండర్స్ పంపించారు కాని ఇంతవరకు సరుకులు హాస్పిటల్స్‌కు సప్లయి కావటం లేదు అని చెప్పాను దానికి మంత్రిగారు సమాధానం చెప్పలేదు

శ్రీ కె రాజమల్లు —నాకు వచ్చిన రిపోర్టుప్రకారం అక్కడ కావలసిన మందులన్నీ వున్నాయని చెప్పడం జరిగింది

శ్రీ ఎస్ పాపిరెడ్డి —నేను డాక్టర్లతో పర్సనల్‌గా మాట్లాడాను రెండు నెలలనుండి ఎటువంటి మందులు లేవని చెప్పారు దీనిని సీరియస్‌గా తీసుకొని వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను

Sri K Rajamallu —I agree with the Members and I am also receiving similar complaints about that hospital I am going to personally visit that hospital and before the end of the session I will certainly say something in this connection

(ii) re Frequent failure of power supply in the twin cities

శ్రీమతి జె ఈశ్వరీబాయి —అధ్యక్షా, అందరకూ తెలుసు, మన రైతులందరూ నేద్యం చేసుకొని బ్రతికేవారని. వారికి పవర్ సప్లయి చేయకపోతే వారు ఎలాపండించ గలరు? మన రాష్ట్రంలో ఇండస్ట్రీస్ పెరగాలంటే పవర్ లేకపోతే ఏమిఅభివృద్ధి సాధించ లేము దీని విషయము మంత్రిగారు ఎప్పుడు కూడా బాధ్యతతో చెప్పే మాటలుగా కన 9 50 a m
బడడములేదు. ఏదో వర్షం పడినప్పుడు వస్తుంది, యిస్తాము అంటారు ఎట్లా?

ఎప్పుడు కూడా పరాయి దేశాల మీద ఆధారపడి వుంటాము మన రైతులు పంపు సెట్స్ పెట్టుకుంటారు కరంటు వుండదు, అది వాడనప్పుడు వైర్ అంతా కాలిపోతుంది ఆ విధంగా యీనాడు రైతులు కష్టాలకు గురి అవుతున్నారు కరంటు విషయము యీ హౌస్‌లో ఎప్పుడు తెస్తూనే వున్నాము, సిటీలో కూడా కరంటు వుండడము లేదు హాస్పిటల్‌లో నేను సుబ్బారాయుడుగారు ప్రక్క ప్రక్క గదులలో వుండినాము, చూశాము, కరంటు ఎప్పుడూ పోయేది ఆయన బయట వరండాలో కూర్చునేవారు ఆపరేషన్ చేసే థియేటర్‌లో కూడా కరంటు పోతూ వుంటుంది పేషంట్సుకు ఎంతో యిబ్బందిగా వుంటున్నది పిల్లలు ఎగ్జామినేషన్ థియేటర్‌లో రాత్రింబగళ్లు చదువుకుంటారు ఉదయము 5 గంటలకు లైటు పోతే ఏ 11 గంటలకో వస్తుంది, 11 గంటల నుండి ఒక గంట వుండి మళ్లీ పోతుంది మూడు నాలుగు గంటలకు వస్తుంది, 6 గంటలకు మళ్లీ పోతుంది 9 గంటలకు పోతుంది, ప్రాంతీయ వార్తలు, ఆల్ ఇండియా వార్తలు ఎనకుండా కరంటు పోతుంది. పిల్లలు ఎట్లా చదువుకుంటారు, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వత్తిడి ఒక వైపున వారిమీద వుంటున్నది, ప్లయింగ్ స్క్వాడ్స్‌ను వేశారు, ఒకసారి రెవిన్యూ డిపార్టుమెంటు వారిని పంపిస్తారు, యింకొకసారి యింకొకరిని పంపిస్తారు సరైన టీచింగు లేదు, టీచర్సు లేకుండా వుంటున్నారు ఈ విధంగా వారి పరిస్థితి వుంటే వారు ఎగ్జామినేషన్స్ ఎట్లా వ్రాస్తారు, యిండ్లలో పేషంట్సు వుంటే చాలా యిబ్బందిగా వుంటున్నది రూరల్ ఏరియాస్‌లో అగ్రి కల్చరిస్టులు ఎంతో బాధ పడుతున్నారు వారు ఏ విధంగాను ప్రొడక్షన్‌ను పెంచే స్థితిలో లేరు, కాని వారిపైన డబుల్ ట్రిబుల్ కరంటు చార్జెస్ వేస్తున్నారు, ఒకాయన మీటరు చూస్తాడు యింకొక అతను వ్రాస్తాడు, అసలు మీటరు నడుస్తుందో లేదో చూచి ఆన్ ది స్పాట్ వ్రాసే పద్ధతి లేదు యిదివరలో కృష్ణమూర్తినాయుడుగారు అలాగే చేయిస్తామన్నారు, కాని జరుగలేదు, మినిస్టరు మూడు డిపార్టుమెంటు వినడంలేదు ఎవరి డిపార్టుమెంటులో వారు యిష్టము వచ్చినట్లు పనులు జరుపుకుంటున్నారు ఆ విషయములో శ్రద్ధ తీసుకోవాలి పోతే మూడు నాలుగు నెలల్లో వర్షాలు పడుతాయి, కరంటు యిస్తామని ఏదో చెప్పకుండ దీనికి స్పెసిఫిక్ ఆన్సర్ యివ్వాలని కోరుతున్నాను

శ్రీ జి రాజారాం —గౌరవ సభ్యురాలు ప్రధానంగా ట్విన్ సిటీస్‌లో ఫేల్యూర్ ఆఫ్ కరంటు గురించి అడిగారు కాని వారు యిప్పుడు రాష్ట్రము మొత్తము మీద వ్యవసాయము గురించి చెప్పారు అవి అన్ని కూడా ఆడిమాండు వచ్చినప్పుడు వారు ప్రశ్నిస్తే క్లుప్తంగా సమాధానము చెప్పవచ్చు ప్రస్తుతానికి ట్విన్ సిటీస్ విషయానికి కన్‌ఫైన్ అయి చెబుతాను

On account of the acute shortage of power generation in the State, at present inevitable measures had to be taken to control the consumption of power by imposing restrictions and cuts on power consumption on various categories of consumers While doing so certain priorities had to be fixed depending upon the purposes for which power is consumed by the various consumers such as "Essential Services", Industries having a critical role in the national economy,

continuous process Industries, Agricultural loads, Fertiliser Industry, Hospitals, Water works etc When these categories of consumers who take the major bulk of the power generated have to be given priority in the supply of power and in the quantum of power supplied, the power remaining to meet the requirements of other consumers of lesser priorities would not be sufficient to fully meet their requirements Hence restrictions have to be imposed on these consumers also, like domestic consumers etc , though their requirement of power as such may not be heavy Since it is not praticable to fix individual quotas on these domestic consumers etc , whose figures run into lakhs their consumption is controlled by way of area load shedding at scheduled hours In spite of all this, and on account of the acute shortage of power at present and the ever growing load, the load on the system often goes beyond the system capacity necessitating in unscheduled load shedding which if avoided, would result in damage to the system It is on account of this that area load shedding is being resorted to which the hon Members have brought to the notice of the Government

It may thus be seen that the entire difficulty is due to the load growth and insufficiency of power and it is only a question of priorities in the supply of available power Domestic and Commercial supply for lighting purposes would naturally not get high priority and in the circustances, area load shedding would have to be put up with for some time As for the question of adquate supply to Hospitals, Railways, News Papers, News Agencies and Industries etc , care is taken to see that these consumers get adequate supply and the supply also is continuous as far as possible Since these consumers are not on separate feeders, it is difficult to cater to their needs exclusively As regards supply of power for domestic consumption (Residential areas) in the twin cities, it is not practicable to fix individual quotas for the residential areas in the twin-cities whose figures run into lakhs and their consumption has to be controlled by area shedding at scheduled periods in view of the position explained above However, attempts will be made to improve supply of power to the residential areas and Industries in the twin-cities and remove inconvenience to them to the extent practicale అధ్యక్షా, ఒకటి మనవిచేస్తాను ట్విన్ సిటీస్‌లో 92 ఫీడర్స్ వున్నవి 32 పైన లోడ్ షెడింగు జరుగుతున్నది ఆ 32 ఎసెన్షియల్ కేటగరీస్ క్రింద లేవు గాబట్టి గౌరవ సభ్యురాలు అటువంటి ఫీడరు క్రింద వుంది, యిన్‌కన్‌వీనియన్స్ అవుతున్నది, పవరు పొజిషన్ యింప్రూవ్ అయిన తరువాత అది యింప్రూవ్ చేయడానికి ప్రయత్నము చేస్తాము

శ్రీమతి జె ఈశ్వరీబాయి —ఇంప్రూవ్ అంటే ఎట్లా ? స్ట్రీట్స్‌లో లైట్సు వుండవు, కారు లైట్సుతో పోవలసి వస్తున్నది దానివల్ల యాక్సిడెంట్సు జరుగుతున్నాయి ఎప్పుడు యింప్రూవ్ అవుతుంది, ఎప్పుడు చేస్తారు, ప్రతి మినిస్టరు చూస్తాను, చేస్తాను అని రెండు మాటలు చెబుతాడు ఎట్లా యింప్రూవ్ చేయగలరు ? ఏదో కంట్రోలు చేశామంటున్నారు, ఏ విధంగా కంట్రోలు చేస్తారు ? షాప్స్‌లో లైట్సు వుండడము లేదు... .

శ్రీ జి రాజారాం —అధ్యక్ష, లక్షలాది డొమిస్టిక్ కంజూమర్స్‌కు కోటా ఫిక్స్ చేయడం కష్టము వారికి తెలియదు, ఎక్సపన్ కాలుస్తారు పెనాల్టీస్ వేయవలసి వస్తుంది యిదంతా వుంటుంది అందుకని లోడ్ షెడింగు చేసి కంజ్యూమర్స్‌ను కంట్రోలు చేస్తున్నాము

سری سلطان صلاح الدین اویسی ۔ (نامور نگر) ۔ اولڈ سٹی میں کئی گلیوں میں لائٹ نہیں ہے۔ گولے حل گئے ہیں۔ اسکے بعارے سے کچھ نہیں کیا گیا ۔ دوسرے یہ کہ وائرنگ میں ساٹ ہے۔ معظم جاہی مارکٹ میں دو لاکھ روپیہ کا سامان حل گیا ۔ اسارے میں دس لٹر الکٹرسٹی ڈپارٹمنٹ کو لکھے گئے جسمیں کہا گیا کہ یہاں سارٹ ہے۔ یہ بس برس پہلے کی وائرنگ ہے اور کئی جگہ ایسا ہوتا ہے لیکن اسکے لئے کچھ بھی نہیں کیا گیا ۔

9-50 a m Mr Speaker —Mr Owaisi, you can raise these points during discussion on Grants

Sri Syed Hasan —Sir some two years back the Electricity Board had been encouraging to consume more electricity Last year there was drought, and there was cut

All the time Chief Minister has been telling that within a week the power supply will be alright, and that the consumers will be given more power, and the position will be better

Apart from the acute condition which prevails today the Old City is always plunged in darkness, even when the power position is better Why the Old City is always plunged into darkness, I do not know- whether it is because of bad wiring because of old and defective transformers, or mechanical defects, or some other reasons Anyway, the Minister has to look into all these things and change the wiring or change the transformers, or do whatever is necessary, and see that the City is not plunged in darkness atleast when the power supply is normal

سری جی راجہ رام ۔ جناب اویسی صاحب نے جو مسئلہ اٹھایا ہے اسکے بارے میں میں اتنا کہہ سکتا ہوں کہ اسکی ذمہ داری الکٹرسٹی بوڈ پر نہیں ہے بلکہ وہ میونسپل کارپوریشن کی ذمہ داری ہے۔ انکا الکٹریکل انجینیر ہوتا ہے۔ جہاں جہاں خرابی ہے۔ گولے نہیں ہے۔ تو وہ ایسی چیزوں کو دیکھتا ہے۔ اگر کارپوریشن انجارجس دے تو الکٹرسٹی بورڈ وہ کام کرسکتا ہے۔

جناب سید حسن صاحب کا کہنا ہے کہ دو دس سال پہلے الکٹرسٹی لینے کیلئے لوگوں کا حوصلہ بڑھایا گیا ۔ لیکن آج وہ حالات نہیں ہیں آج انڈسٹریز بڑھ گئے ہیں ۔ جسکی وجہ سے لوڈ بڑھ گیا ہے۔جہاں تک اولڈ سٹی کا تعلق ہے آپ سپلائی کو کہیے وہ آرڈر دینگے تو الکٹرسٹی بورڈ وہ کام کردیگا ۔

* Sri Syed Hasan —The statement made by the Minister says that the Municipality has to look to all these things It is non-practical and absurd How is it possible that the Municipality who is a consumer like any of us should inform about electric wires, transformers other mechanical defects as to whether they are good or otherwise, and it is the responsibility of the Electricity Board to attend to the street lighting 10 00 a m

Sri G Raja Ram —Street lights also is the responsibility of the Municipality or the Gram Panchayat, as the case may be When any defects are brought to the notice of the Electricity Board, they do attend to them

శ్రీమతి జె ఈశ్వరీ బాయి మినిస్టర్ సాహబ యహ కహ రహే హ కి అగర మ్యునిస్పల కారపోరేషన, ఎలెక్ట్రసిటీ బోడ కో రిపోర్ట కరే తో పావర సపలాई ఠీక కరదీ జాएగీ। మै నహీ సమఝ సకతీ కి మ్యునిస్పల కారపోరేషన యా మ్యునిస్పాలటీ రిపోర్ట కరనే పర భీ ఆప క్యా దేనేవాలే హై జబ కి ఆప ఖుద యహ కహతే హై కి హమారే పాస పావర సపలాई హీ కమ హై।

(iii) re Poor results of S S C examination in Medak district

శ్రీ ఎం భాగారెడ్డి (జహీరాబాద్) —అధ్యక్ష, ఈ సంవత్సరం ఉస్మానియా యూనివర్సిటీ ఏరియాలో యస్ యస్ ఎ పరీక్షలలో 50 శాతం వరకు పాసయినారు మెదక్ జిల్లాలో పది శాతంకూడా పాసు కాలేదు నారాయణఖేడ్ తాలూకాలో ఐదారు స్కూల్సు ఉన్నాయి 106 మంది విద్యార్థులు పరీక్షకు వెడితే ఒకరు మాత్రం పాసయినారు,

Zaheerabad High School —Nil
Girls High School —Nil

ఈ తీరుగా అన్నికూడా నిల్ జహీరాబాదు ప్రోపరులో ఇద్దరు మాత్రము పాసయినారు ఈ విధంగా ఉంది ఈ సంవత్సరం స్థిక్కుగా ఉండడానికి విజిలెన్సు పెట్టారు అందుకు అభినందిస్తున్నాను నాలుగైదు సంవత్సరాల నుంచి ఈ విజిలెన్సు పెట్టి లేక చుపలన చాలామంది పాసయినారు ఈ స్థిక్కు విజిలెన్సు ఒక పరీక్షలకే పరిమితంకాకుండా సంవత్సరం అంతా ఉండాలి ఒక ఇన్‌సిడెంటు చెబుతాను జహీరాబాద్ తాలూకాలో మాక్చలమ స్కూలుకు నేను జనవరిలో వెళ్ళాను పన్నెండు మంది టీచర్సు అక్కడ ఉన్నారు అందులో ఐదుగురు మాత్రం అప్పుడు ఉన్నారు అందులో ఒకే ఒక టీచర్ పిల్లలను కూర్చోబెట్టుకుని చదువు చెబుతున్నారు మిగతా టీచర్సు నలుగురూ ఊరికే మాట్లాడుకుంటున్నారు అటెండెన్సు రిజిస్టరు చూస్తే ఆరుగురు లేరు ఒక స్టూడెంటును అడిగితేఅతడు చెప్పాడు ఇక్కడ హెడ్‌మాస్టరు ఒకరోజే వస్తారు అన్ని రోజులు ఉండరు రోజుకి ఒక రూపాయి పెనాలిటీ చొప్పున చెల్లించుకునే పద్ధతి ఉంది ఆ విధంగా హెడ్‌మాస్టరు 29 రూ లు చెల్లిస్తారు ఆ డబ్బుతో టీచర్సు అంతా పిక్‌నిక్‌లకు వెళ్ళడమో దిన్నర్సు చేసుకోనడమో చేసుకుంటూంటారు అని చెప్పారు యీ విషయం నేను కలక్టరుకు, జిల్లా పరిషత్తు

ఆఫీసరుకు డి ఇ,ఒ, కు వ్రాశాను రెండునెలల తరువాత జిల్లా పరిషత్తు డిప్యూటీ శక్రటరీగారు ప్రోగ్రాము ఇచ్చి వచ్చారు అక్కడకు కలక్టర్సుకు పవర్సు ఉన్నాయి కాని డి ఇ ఒ కు డిప్యూటి శక్రటరీకి పవర్సు లేకుండా పోవడం గౌరవంకు తక్కువగా ఉన్నదని అనుకుంటున్నారు కాబోలు, ఆ హెడ్‌మాస్టరును ట్రాన్సఫరు చేయాలని అడిగితే కలక్టరుకే పవర్సు ఉన్నాయన్నారు జిల్లా పరిషత్తువారు కలక్టర్సుకు పంపిస్తే కలక్టరు మిడిల్ ఆఫ్ ది ఇయర్‌లో ట్రాన్సఫరు చేయరాదన్నారు ఆ హెడ్‌మాస్టర్ యం ఎల్ ఎ చెప్పినప్పటికి నాకు ట్రాన్సఫరు కాదు అనే రీతిగా ఉన్నారు ఎన్నో హైస్కూల్సులో సైన్సుకుకాని లెక్కలకుకాని ఇంగ్లీషుకుకాని టీచర్సు లేరు పరీక్ష లున్నప్పుడుమాత్రమే ఈ విజిలెన్సు సెల్ వుండడమేకాకుండా సంవత్సరం పొడవునా ఈ విజిలెన్సు సెల్ వుండాలి ఈ రోజుల్లో విద్యావిషయం చూస్తే ఎక్కడా ఎవరూ ఇంటరెస్టు తీసుకొనడంలేదు జిల్లా పరిషత్తువారిని అడిగితే డి ఇ ఒ చూడాలని డి ఇ ఒ ను అడిగితే కలక్టరు అని కలక్టరు చైర్మనుకు పవరు ఉందని అంటారు

دو سالوں سے مرعی مردار

ఇప్పుడు నారాయణఖేడ్ విషయం చూస్తే ఒకే స్టుడెంటు పాసయినారు జూనియరు కాలేజికూడా ఉంది యీ టీచర్సు స్టాఫ్ పాటరెన్ చూడాలంటే ప్రభుత్వం యీ ఎడ్యుకేషను సిస్టము మార్చాలి ప్రభుత్వం ఒక కమిటి ధైర్యంగావేసి అనుభవమున్న శాసనసభ్యులను కూడా అందులోకి తీసుకుని ఒక రివల్యూషనరి వైపు ఇంట్రడ్యూస్ చేయాలి యీ ఎడ్యుకేషను సిస్టములో చేంజెస్ తీసుకుని రాకపోతే భవిష్యత్తులో దేశానికి ప్రమాదం ఉంది మెదకులో పదిశాతం పాసయినారని ఎడ్యుకేషను సిస్టము బాగుండలేదని అనడంలేదు, పదిశాతం కంటె ఎక్కువేరావచ్చు 60 శాతం కంటె కూడా ఎక్కువేరావచ్చు దానికి వేరే కారణాలు ఉండవచ్చును కాబట్టి ఈ ఎడ్యుకేషను సిస్టములో చేంజెస్ తీసుకురావాలని మంత్రిగారిని కోరుతున్నాను

10 10 a m

శ్రీ యం వి కృష్ణారావు —మెదక్ జిల్లాలో 99 పాఠశాలలనుంచి ఎస్ ఎస్ సి పబ్లిక్ ఎగ్జామినేషన్సుకు స్టుడెంట్సు వచ్చారు దానిలో 35 పాఠశాలలలో అసలు ఒక్కరు కూడా పాస్ కాలేదు 12 పాఠశాలలలో ఒకటి నుంచి 5% వరకు పాస్ అయ్యారు 52 పాఠశాలలలో 6% 8% వరకు పాస్ అయ్యారు మొత్తం మెజారిటి ఆఫ్ స్కూల్సులో యావరేజ్‌న 5% రిజల్టు వచ్చింది 80 స్కూల్సులో స్టుడెంట్సు బాయ్ కాట్ చేసారు ఆ 80 స్కూల్సు స్టుడెంట్సు తప్పారు వారు తప్పడంవల్ల పర్సంటేజి చాలా తగ్గిపోయింది ఇప్పుడు గౌరవ సభ్యులు శ్రీ బాగారెడ్డిగారు చెప్పినట్లు స్ట్రిక్టు విజిలెన్సు ఉండడంవల్ల రిజల్టు తగ్గి ఉండవచ్చు స్టాండర్డ్సు పెంచడానికి వారు కొన్ని సూచనలు చేసారు ఎడ్యుకేషన్ కన్‌సిల్టేటివ్ కమిటీ ఉంది ఈ విషయాలు మేము చర్చించి చేస్తాము, అని మనవి చేస్తున్నాను

శ్రీ ఎమ్ బాగారెడ్డి —మెదక్ డిస్ట్రిక్టు రిజల్టు విషయంలో ఏమైనా కమిటీ వేస్తారా?

శ్రీ ఎమ్ వి కృష్ణారావు —ఆక్కడ డి. పి ఐ ఎంక్వయిరీ చేస్తున్నారు వారి రిపోర్టు వచ్చిన తరువాత అవసరమైతే మళ్ళీ ఎగ్జామిన్ చేస్తాము

POINT OF INFORMATION

re Statement by the Minister for Education regarding Jawaharlal Nehru Technological University

శ్రీ వంకా సత్యనారాయణ —అధ్యక్ష యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ గురించి ఈవేళ మన ఎడ్యుకేషను మినిస్టరుగారు స్టేట్‌మెంటు ఇచ్చారు అది చాలా ముఖ్యమైన ఇస్యూ విద్యార్థులు చాలామంది బయట ఉన్నారు

Mr Speaker —That will come up during the reply

శ్రీ వంకా సత్యనారాయణ —ఈ డిమాండుకు దానికి సంబంధం ఉంది అది ఒక స్టేట్‌మెంటు ఆఫ్ ఫ్యాక్టు

శ్రీ ఎమ్ వి కృష్ణారావు —అధ్యక్ష. శ్రీ వంకా సత్యనారాయణగారు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీలో చదువుతున్నటువంటి విద్యార్థులకు ఇతర యూనివర్సిటీలలో రికగ్నిషను ఉంటుందా అనే భయాందోళన వెలిబుచ్చారు జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గారు మన దేశంలో ఉన్నటువంటి టెక్నాలజీ యూనివర్సిటీను ఇనిస్టిట్యూషన్సు అన్నింటికి మన డిగ్రీని రికగ్నైజు చేయాలని కోరడం జరిగింది ఇప్పటికి 24 యూనివర్సిటీను, ఇనిస్టిట్యూషన్సు నుంచి రికగ్నిషను—వాళ్ళ డిగ్రీ మనం అంగీకరించేట్లు మన డిగ్రీని వాళ్లు అంగీకరించేట్లు మ్యూచువల్‌గా అంగీకరించడం జరిగింది వాటిలో పెద్ద ఇనిస్టిట్యూషన్సు కూడా కొన్ని ఉన్నాయి అందులో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సు, బెంగుళూరు, బిర్లా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రూర్కీ యూనివర్సిటీ ఇవన్నీ అంగీకరించడం జరిగింది మిగిలిన యూనివర్సిటీసునుంచి కాని ఇనిస్టిట్యూషన్సు నుంచి కాని ఇంకా రిప్లయి రాలేదు అందుచేత మన డిగ్రీకి రికగ్నిషను చేస్తారా లేదా అని భయపడవలసిన అవసరం లేదు దాదాపు ఎక్కువ యూనివర్సిటీసు అంగీకరించినాయి కాబట్టి విద్యార్థులు ఎవరూ భయపడవలసిన అవసరం లేదు పోతే యు జి సి యూనివర్సిటీని రికగ్నైజు చేయలేదు అనేదానిలో ఉన్నటువంటి భయాందోళనలకు కారణం—మనకు కావలసినటువంటి గ్రాంట్సు ఇచ్చే విషయంలో యు జి సి రికగ్నైజు చేయవలసి ఉంటుంది డిగ్రీకి సంబంధించి కాని సర్టిఫికెటు గురించి కాని మనకు ఇబ్బంది లేదు వారు రికగ్నైజు చేస్తే మనకు గ్రాంట్సు ఎక్కువ వస్తాయి ఇనిస్టిట్యూషను డెవలప్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది ఈ రోజున మేము సెంట్రల్ ఎడ్యుకేషను మినిస్టరుగారికి వ్రాస్తున్నాము మేము పర్స్యూ చేస్తున్నాము సెంట్రల్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ మీటింగు కూడా 18, 19 తేదీలలో ఉంది వారు రికగ్నైజు చేయడానికి ప్రయత్నం చేస్తాము, వారు చేయకపోయినా విద్యార్థులకు మాత్రం ఎటువంటి నష్టం కలుగదని మనవిచేస్తున్నాను

శ్రీ వంకా సత్యనారాయణ —మంత్రిగారు చెప్పిన స్పష్టమైన ప్రకటనలో మన డిగ్రీలు రికగ్నైజు సమస్య కాదు కేవలం యు జి సి గ్రాంట్సు కోసమే మన పాసైన

విద్యార్థుల డిగ్రీలు 24 యూనివర్సిటీలు, మన స్టేట్ గవర్నమెంటు రికగ్నైజు చేసాయని తీసుకోవచ్చు కదా

శ్రీ ఎమ్ వి కృష్ణారావు —వారు పి జి కోర్సులకు పెళితే వారు జాయిన్ చేసుకుంటారు అంతకన్నా మనకు ఏమి కావాలి వారి స్టుడెంట్సును మనం జాయిన్ చేసుకొనడానికి మనకు అభ్యంతరం లేదు మన స్టుడెంట్సును జాయిన్ చేసుకోవడానికి వారికి అభ్యంతరం లేదు డిగ్రీకి సంబంధించినంతవరకు ఎటువంటి అభ్యంతరం లేదు.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1974-75 VOTING OF DEMANDS FOR GRANTS

DEMAND NO XX – EDUCATION-Rs 96,27,98 200

Mr Speaker —We have hardly 2 hours more for the discussion to-day and there is a list of 27 Members before me I do not know how I can give a chance to all the Members who want to participate If I curtail the time, they get hardly three or four minutes Therefore, I would appeal to the Leaders of the groups to restrict the number of members if they have given more than one All those who have not participated in the general debate will get the first priority Later, I shall try to give time to the other Members I will call the Member who winds the debate at 12 noon and he should take about fifteen minutes Then the hon Minister will reply

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి —అధ్యక్ష, వైండింగు అప్‌కు కనీసం 30 నిమిషాలైనా ఉండాలి

Mr Speaker —We will try to adjust Now, Mr Murthy Raju

శ్రీ సిహెచ్ ఎస్ ఆర్ వి పి మూర్తిరాజు (ఉంగుటూరు) —గౌరవ అధ్యక్ష మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సమర్థనీయమైనటువంటి, పరిపాలనా దక్షుడైనటువంటి, మనమందరం అనుకొన్నటువంటి శ్రీ వెంగళరావు ముఖ్యమంత్రిగా రావడం అయన క్రింద ప్రస్తుతం ఎమ్ వి కృష్ణారావుగారు విద్యాశాఖా మంత్రిగా రావడంవల్ల మనకు విద్య ఎంతో అభివృద్ధి అవుతుందని ఆశించడం జరిగింది ఇప్పుడు మన రాష్ట్రంలో రుగుతున్నటువంటి విద్యావిధానం చూస్తే దీనివల్ల ఉపయోగం కాని, సంస్కృతికా పెరగడానికి సావకాశం లేదు దీనికి ప్రత్యేకమైన పరిస్థితి మనం ఏమైనా కల్పిస్తామా అంటే దానికి మన మంత్రిగారు ఒక సెమినార్ ఏర్పాటు చేసారు సెమినార్ ఏర్పాటుచేస్తే దానికి ముందు పేపరు ఏమీ లేకుండా ఎవరికి తోచినది వారు మాట్లాడాము అయిపోయింది దానికి ఈ మధ్య రిపోర్టు పంపించారు దానికి సమాధానాలు ఇమ్మంటే అక్కడ జరిగినటువంటి దానికి ఇందులో వచ్చినదానికి సంబంధం కనిపించలేదు బిల్లుకు ప్రయత్నం చేస్తున్నారు ఆ బిల్లు ఏమి జరుగుతుందో తెలియదు ఎలిమెంటరీ విద్యా విధానం సమితులలో, జిల్లా పరిషత్తులలో ప్రయివేటులో, గవర్నమెంటులో ఎలాగ నడుస్తున్న ది అంటే ప్రభుత్వానికి మాత్రం దీనిమీద నమ్మకం లేదు. ప్రభుత్వానికి శక్తి ఉండి మొత్తం అన్నీ తీసుకుంటే

పరమ సంతోషం అది కాకుండా ప్రయివేటు విద్యాసంస్థలు సరిగా నడపడం లేదని ప్రచారం చేయడం మాత్రం మంచిది కాదు, చూడాలి, చూసి ఆలోచించిన తరువాత సలహాలు ఇచ్చిన తరువాత పాటించకపోతే దానిమీద చర్య తీసుకోవడం మంచిది ఆ పద్ధతి లేకుండా ఎవరో చెప్పిన మాటలు ఏనో, ఎక్కడనుంచో వచ్చినటువంటి పిటిషనులు వినో కక్షకట్టి ప్రయివేటు విద్యాసంస్థలమీద సాధిస్తామనే దృష్టి మాత్రం ప్రభుత్వానికి ఉండడం దురదృష్టకరం మనకు స్వాతంత్ర్యం రాకముందు నుంచి గాంధీగారి సిద్ధాంతాలమీద నమ్మకం ఉన్నవాళ్ళందరూ కూడా నిర్మాణ కార్యక్రమాలకు అండగా ఉండాలి వారిద్వారా ప్రయత్నం చేయాలి, వారికోసం త్యాగం చేయాలని చెబితే దిగినటువంటి వారందరికీకూడా ఈనాడు అగౌరవం చిన్నతనం కల్పించే టటువంటి స్థితిలో ప్రభుత్వం నడుస్తూ ఉండడం చాలా దురదృష్టం ఇంత తప్పు చేసినా మనం ఈ బడ్జెటును సమర్థిస్తున్నాము ఎన్ని చేసినా సమర్థిస్తున్నాము అసలు విషయం తెలుసుకొని అర్థం చేసుకొని దానిని పెంచడానికి ప్రయత్నం చేయాలి కాని ఎప్పుడు దేనిని నొక్కుదామా దేనిమీద ఎవరిమీద కక్ష తీసుకుందామా, ఎవరికి ఏ రాజకీయాలు ఉపయోగిద్దామా అనే సిద్ధాంతాలు మాత్రం మంచివి కావు అని అర్థం చేసుకోవడం చాలా మంచిది ఇప్పుడు మనం విద్యా సంస్థలను చూస్తే సమితులలో కాని, జిల్లా పరిషత్తులలో కాని సరిగా లేవని చెబుతూనే ఉన్నారు ప్రయివేటు సంస్థలు కూడా చెబుతున్నారు ఒప్పుకుంటాము మీ తరపున పంపించినటువంటి కమిటీ వెళ్ళింది కొన్నిలనుంచి ప్రయత్నంచేసి పంపించారు అది కూడా హాస్టల్సు చూడడానికి వెళ్ళింది ఆ మెంబర్సు ఇప్పుడు ఉన్నారు వారందరినీ అడిగితే ఎక్కడెక్కడ ఎమి జరుగుతున్నదో తెలుస్తుంది కాని మేము వెళ్ళి మాట్లాడుతూ ఉంటే ఏదో మేము దొంగల క్రింద మోసగాళ్ళ క్రింద, లంచగొండ్లు క్రింద ప్రవర్తించే దృష్టితో చూడడం అనేది దురదృష్టం అని చెబుతున్నాను విద్యామంత్రిగారి దగ్గరకు వెళ్ళితే, నాకు చేయాలని వున్నది కాని నేను ఏమి చేస్తాను, 10-20 a m ముఖ్యమంత్రిగారి వద్దకు వెళ్ళమంటారు ముఖ్య మంత్రిగారి దగ్గరకు వెళ్ళితే, ఆయన దర్శనానికి ఎన్నిసార్లు వెళ్ళినా దానికేమీ కొదవ వుండదు కాని ఆయన సమాధానము మాత్రము మాకు అర్థంకాదు, ఏమి చెప్పుతారో ఈ ప్రయివేటు విద్యా సంస్థలనన్నిటినీ ప్రభుత్వము తీసుకోవాలని ఉన్నదంటే పరమసంతోషము, అదే శక్తిగనుక ప్రభుత్వానికి ఉన్నట్లయితే కాని ఇంకా వాటిని ఎలా నాశనం చేయాలని చూడడం కాకుండా వాటిని ఎలా బాగుచేయాలనే దృష్టి ఉండాలి ఒక ఎలిమెంటరీ విద్యావిధానము చూచినట్లయితే, ఈవేళ గవర్నమెంటులోగాని, జిల్లా పరిషత్తులలో గాని, సమితులలోగాని ఉన్నటువంటి స్కూల్సులో చదవకుండా ప్రయివేటు స్కూల్లు, ప్రత్యేకంగా పెట్టి నడుపుతున్నటువంటివాటిలో ఎక్కువగా చదవడం జరుగుతున్నది అటువంటి ప్రయివేటు స్కూల్సు ప్రతి ఊరిలోను ఉన్నాయి అవి రెకగ్నైజ్డ్ కాదు కాకపోయినప్పటికి వాళ్ళు చదువు చెప్పుతూవుంటే మనము వంసిస్తూ వాటిని మనము హర్షిస్తున్నాము వాటిలో డబ్బు పుచ్చుకొంటున్నప్పటికి మనము హర్షిస్తున్నాము డబ్బు తీసుకోకుండా ఉచితంగా చదువుచెప్పి, జీతాలు గవర్నమెంటు ఇవ్వక పోయినా స్వంతంగా భరించేటటువంటివాళ్ళను పట్టించుకోడానికి మాత్రము ప్రభుత్వము పనిపెట్టుకొన్నటువంటి పద్ధతి అది ఏమిటో నాకు అర్థంకావడంలేదు నిజంగా విద్యా

విధానాన్ని సరిపుచ్చదలచుకొంటే ప్రభుత్వము మొత్తము అన్ని స్కూల్సును తీసుకో గలిగే శక్తి ఉంటే ఇంతకంటె సమర్థవంతమైనటువంటి ప్రభుత్వము మరొకటిలేదు అని, వెంగళరావు ప్రభుత్వము ఆ గౌరవాన్ని సంపాదించుకోవాలని చెప్పుతున్నాను రేపు బిల్లు పెట్టేటప్పుడుకూడ బాగుగానివి తీసుకొంటామంటె మాకు ఇష్టములేనివి మాత్రము తీసుకొంటామని దాని అర్థము కాకుండ అలాంటి పద్ధతిలో మాత్రము చేయడానికి వీలులేదని చెప్పుతున్నాను ఇప్పుడు ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ విధానములో మనము యిచ్చేటటువంటి క్రెయినింగుగాని, దానిని మరమ్మతు చేసిపించే విధానముగాని అది సరియైన పద్ధతికాదు అది సరియైన పద్ధతిలో ఉండాలంటే క్రెయిన్డు టీచర్సును మీరు సరిగా తయారుచేయాలి దానికి ఏమి చర్యలు తీసుకొన్నారు ? ఇప్పటికిని మన దేశంలో విద్యా విధానాన్ని సరియైన పద్ధతిలో తీసుకురాలేకపోతున్నామని బాధ పడుతున్నాము దానికి మనము స్వంతంగా ఆలోచించుకోనక్కరలేదు దానిని మహాత్మ గాంధీగారు నిర్ణయం చేశారు దానిని అందరు అంగీకరించారు ఆయన ఉండగానే ఏమీ చేయలేకపోయిరా, లయను చనిపోయిన తరువాత, ఆయనతోపాటు ఆడిన కార్యక్రమముకూడ సర్వనాశనముచేసి ఈనాడు దేశములో ప్రజలకు కూడు లేకుండా చేశాము అనేది మరచిపోకుండా ఉంటే యిప్పుడు మళ్ళీ ఆ వృత్తి విద్యా విధానాన్ని ప్రవేశపెట్టిననాడు ఉపయోగము కలుగుతుంది ప్రతి ఎలిమెంటరీ స్కూలుకు 5 ఎకరాలు ఉంచండి, ప్రతి హైస్కూలుకు 20 ఎకరాలు ఉంచండి ప్రతి కాలేజీకి 30 లేక వంద ఎకరాలు ఉంచండి అందరితోను పని చేయించండి దానిమీద ప్రొడక్షను ఏమిటో లెప్పించండి ప్రజలకు కూడు కల్పించండి అదీ విధానముగాని ఇప్పుడు చెప్పేటటువంటి విధానము విద్యావంతులను చేయడంలేదు చదువరులను చేస్తున్నారుతప్ప వాళ్ళు కృషి చేయడంలేదు కృషికి పనికివచ్చే మనుష్యులుగా తయారుచేయడంలేదు వృత్తిమీద గౌరవము కల్పించడం లేదు అందుచేత ఈ దేశానికి ఈ గతి పట్టింది ఈనాడు ఎరువుల కొరతకూడ అందుకేవచ్చింది ఈవేళ సెకండరీ ఎడ్యుకేషనుచూస్తే విజిలెన్సు బాగా పెట్టారు ఏ స్కూల్సు, ఏ కాలేజెస్‌లో అయితే కాపులు లేకుండా చేస్తున్నారో ఏ పారశాలలో అయితే మాస్టర్లు లేకుండా ఉండేటట్లు కాకుండా సీనియర్‌గా పని చేస్తున్నారో వాటిలో వుండేటటువంటి కష్టాలు అన్నీ తీర్చడానికి సిద్ధంగా ఉండాలి మన గవర్నమెంటు హైస్కూల్సుకు బిల్డింగ్సు ఇవ్వకుండా, బిల్డింగు గ్రాంట్సు ఇవ్వకుండా ప్రయివేట్‌వాళ్ళకు ఏమి సహాకారము చేయకుండా ఉంటే లాభము లేదు ప్రయివేటువాళ్లు కంట్రిబ్యూషన్సు వసూలు చేసుకొని బిల్డింగ్సు కట్టుకొంటు న్నారు అని ఉపన్యాసాలు ఇస్తున్నారు మేము కొత్త స్కూల్సు పెడతామని ఉప న్యాసాలు చెప్పితే మేము నిజమేనని అనుకొంటే అసలు ఉన్నవాటికే గ్రాంట్లు ఇవ్వడానికి డబ్బులేదని చెప్పుతూ ఉంటారు నిజానికి అవసరాన్నిబట్టి, వీలునుబట్టి డబ్బు ఉంటుంది లేకపోతే లేదు అంటున్నాను ఎందుకో గత సంవత్సరం ఎడ్యుకేషన్ గ్రాంట్సు లాప్సు అయింది ఇక కాలేజెస్ విషయంలో 5 సంవత్సరాలు గ్రాంట్సు ఇస్తామని చెప్పుతున్నారు ఎందుకు ఇవ్వలేదు రెండు సంవత్సరాల తరువాత హైస్కూల్సుకు గ్రాంటు ఇవ్వడం మామూలు అలవాటు ఉన్నది బ్రహ్మానందరెడ్డి గారి గవర్నమెంటులో ప్రత్యేకంగా నామీద కక్షకొలది, నా సంస్థకు యివ్వకుండా

దానిని సరియైన పద్ధతిలో ఆలోచించండి అంటే ఈ ప్రభుత్వముకూడ దానిని ఆలోచించ డంలేదు అది ఎందుకో నాకు అర్థం కావడం లేదు నేను ఆపోజిషన్‌వాడను కాను కాని ఆపోజిషన్‌వాడు కట్టుకొంటే కాంగ్రెసువాడు అక్కరలేదనుకొంటారేమో నాకు తెలియదు కాని మన వెంగళరావు సమర్థుడు, అపోజిషన్‌కూడ మాట్లాడ కుండా చెయగలిగినవాడు అపోజిషన్‌ను కూడ కలుపుకోగలిగినటువంటి శక్తి గలిగిన ముఖ్యమంత్రి వచ్చినతరువాత కూడ న్యాయము చేయలేని పరిస్థితి ఎర్పడడం దురదృష్టము

శ్రీ వంకా సత్యనారాయణ —ఇక్కడికి వచ్చేసేయండి

శ్రీ సిహెచ్ ఎస్ ఆర్ వి పి మూర్తిరాజు —అది ప్రభుత్వముకోకి వచ్చి నప్పుడుతప్ప లాభములేదు అప్పుడు మీరు మేము కలిసిపోతాము సి పి ఐ అంటే కాంగ్రెస్ పార్టీఆఫ్ ఇండియా, అవుతుంది కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ ఇండియా కూడ అవుతుంది రెండిటికీ అక్షరాలలోకూడ తేడాలేదు

తరువాత మనవాళ్లు ఎం ఏ ఎం ఫిల్ అవుతున్నారు ఫిల్ కాగానే లెక్చ రర్స్‌గా వస్తున్నారు వారికి టీచింగ్ ట్రయినింగు ఏమీలేదు అక్కడ స్టూడెంట్సుగా ఉండి వెంటనే లేక్చిరరుగా వస్తే, కుర్రవాళ్లు ఏమి ట్రీట్ చేయగలరు, ఏమీ తెలియని పరిస్థితిలో ఉంటారు కనుక క్రింద స్కూల్ టీచర్స్‌కు వలెనే ఈ ఎం ఏ ఫిలయిన వారికి కూడ ట్రైయినింగు కావాలి తరువాత సంస్కృతముమీద ఈ ప్రభుత్వానికి గౌరవము ఉన్నట్లు నాకేమీ కన్పించడం లేదు ఈవేళ సాంస్కృత్ యూనివర్శిటీ పెట్టడానికి అనుకూలంగా ఉన్న రోజులలో దానికి ప్రయత్నం చేయకుండా ఉన్న కారణము వలన ఈవేళ మనకు సాంస్కృతీ యూనివర్శిటీ మనకు లేకుండాపోతున్నది అది మన దుర దృష్టము ఎందుకు పూనుకోవడం లేదు అని అడిగితే యు జి సి ఒప్పుకోవడంలేదని, ఇంకా ఏదో వంకపెట్టి చెప్పుతున్నారు మీరు దానిని మొదలు పెట్టండి మీవద్ద డబ్బు లేకపోతే దేవస్థానమువారు దగ్గర డబ్బు ఉన్నది వారు ఇస్తారు మరి అటు వంటప్పుడు ఎందుకు మీరు అది చేయలేకపోతున్నారు ఒక ప్రక్క రేడియోలో సాంస్కృత్‌లో వార్తలు చెప్పుతామని అంటూ ఉంటే మరొకప్రక్క సంస్కృతమును నాశనము చేయడానికి మనము చూడడం మంచిదికాదు ఈవేళ సాంస్కృత్ క్లాసులో వాళ్లు ఎంతో కష్టపడి చదువు చెప్పినా ఈవేళ దానికి ఒక పార్శ్వగ్రంధము అనేది లేదు వారు ఎన్నో గ్రంథాలు చదివి ఏదో చెప్పితే ఏదో వ్రాయాలి ఇక పరీక్షలు విషయం చూస్తే మాడల్ పేపరు అని వస్తూ ఉంటాయి ఆ మాడల్ పేపర్సు ప్రకారంగా పరీక్షలో ప్రశ్నలు ఇవ్వడంలేదు ఇదమి పద్ధతో నాకు అర్థం కావడం లేదు అది మంచి పద్ధతి కాదు ఈ విషయాలన్నీ జాగ్రత్తగా ఆలోచించాలి తరువాత యూని వర్శిటీను విషయంలో, వారి కష్టాలు ఏమిటో ఆలోచించాలి ఈవేళ ఆంధ్ర యూని వర్శిటీలో 50 లక్షలు డిఫిసిట్ ఉన్నది మరి ఏమిచేస్తున్నారు ? అందుచేత ఈమూడు యూనివర్శిటీలకు మనకు ఫౌండేషన్ ఫండు ఉండాలి ఉస్మానియా యూనివర్శిటీకి మూడు కోట్లు ఉన్నది మిగతా రెండు యూనివర్శిటీలకు కూడ మూడు కోట్లు వచ్చే టట్లు చూడాలి ఇప్పుడు ఇంకొకటి వచ్చింది ప్రతిదానికి కార్పొరేషన్ అంటున్నారు

సైన్సు కార్పొరేషన్, ఇండస్ట్రీస్ కార్పొరేషన్, ప్రతిదానికి కార్పొరేషనే దీని అర్థం ఏమిటో నాకు అర్థం కావడం లేదు ఎడ్యుకేషన్‌కు కూడ కార్పొరేషన్ చేసేస్తే బాగుంటుందేమో ఇదివరకు కో-ఆపరేషన్ పిచ్చి ఉండేది, ఇంకొకప్పుడు సోషలిజం పిచ్చి ఉండేది, ఇంకొకప్పుడు కమ్యూనిస్టు పిచ్చి ఉండేది ఇప్పుడు కార్పొరేషన్ పిచ్చి పట్టింది ఈ కార్పొరేషన్ పదానికి సరియైనటువంటి అర్థం తెలుసుకొని పెడితే ఉపయోగము గాని అది గాకుండా అన్నిటికి కార్పొరేషన్ అంటే అర్థం లేదు అన్నిటికి కార్పొరేషన్స్ పెడితే ఇక మంత్రులు చేసే పని ఏమిటి, ప్రభుత్వము చేసే పని ఏమిటి? అన్నిటికి కార్పొరేషన్సు పెట్టినట్లయితే ఒక మంత్రి చాలు. ఈ యు జి సి స్కేల్సు అందరి టీచర్సుకు ఇవ్వాలి అన్ని రాష్ట్రాలలోను ఇస్తూ ఉంటే ఈవేళ మనకు ఎందుకు ఇవ్వకూడదు? అయిదు సంవత్సరాలు వాళ్లు ఇస్తున్నారు సెంటరు నుంచి డబ్బు తెచ్చుకోవడం నేర్చుకోవాలి ప్రతిదానికి మనకు ఒక అలవాటై పోయింది వారు అడిగితే తప్ప మనము చేయము మనము స్వయముగా చేస్తే అలవాటు లేదు, అందుచేత ఇప్పుడు స్వతంగా ఇనీషియేటివ్ తీసుకొని పని చేయండి గట్టిగా ప్రయత్నం చేయాలి ఎందుకు రాదో చూడండి తరువాత ఆంధ్ర యూని వర్శిటీకి ఈ వైస్ ఛాన్సలర్ వచ్చిన తరువాత కొత్త కోర్సులను అనేకము ప్రవేశ పెట్టారు హ్యూమన్ జనెటిక్సు, మారైన్ ఇంజనీరింగు మొదలైనవి ఇదివరకు ఆ యూనివర్శిటీలో పెద్ద కులాలవారు పెత్తనము చేస్తూ ఉంటే ఈ బుల్లయ్య గారు ఈయన పాపము ఒక్కవ కులమువాడు వచ్చాడని, ఈయన పెత్తనము చేస్తున్నాడని ఈయన మీద ఏదో కక్ష సాధించుకోవాలనే దృష్టి కన్పడుతున్నది ఆయన అక్కడికి మొదట వచ్చినప్పుడు నల్ల జండాలు చూపించారు, సమర్థుడు కాడని తరువాత సమర్థుడని అనిపించుకొన్నాడు అందుకని ఇప్పుడు ఇంకోవిధంగా సెనెట్‌లోను, అసెంబ్లీలోను, కౌన్సిల్‌లోను అల్లరిచేస్తే సరిపోతుందని చూస్తున్నారు ఈ పద్ధతి మంచిది కాదు బ్యాక్ వర్డు క్లాసెస్‌ను షెడ్యూల్డు క్లాసెస్‌ను రక్షిస్తామనేటటువంటి ఈ ప్రభుత్వము వెనుక బడినవాళ్ళకు ఏమి చేస్తున్నారు? హరిజన్సుమీద పడినారు హరిజన హాస్టల్సును తీసి వేశారని వాళ్ళను అరెస్టు చేశారు 4 లక్షల హరిజన హాస్టల్సు డబ్బును తినివేశారట లక్షలు కోట్లు తినివేస్తూ ఉండేవారిని మాట్లాడకుండా 4 లక్షలు రాష్ట్రం మొత్తంమీద హరిజన్సు తినివేశారని 60 మందిని అరెస్టు చేశారు ఎవరిని మీరు అరెస్టు చేశారని అడుగు

10-30 a m తున్నాను అసలు హరిజనులను కరప్ట్ చేసింది ఎవరు? అని నేను అడుగుతున్నాను అసలు వాళ్లు కరప్ట్ పీపుల్ కాదు నిజాయితీపరులు, నీతిపరులు నా భూములు కూడా నీవి అనుకునే హరిజనుడికి మనం ఏమి నేర్పుతున్నాం? హాస్టల్స్ అని పేరుపెట్టి గ్రాంట్సు అని ఎడిషనల్ గ్రాంట్సు అని, సబ్సిడీ అని, అందులో అనేకరకాలుగా వారిని కరప్ట్ చేసి, చివరకు వారు తప్పు చేశారని ఒక కొత్తరకమైన సిద్ధాంతం లేవ దీస్తున్నారు అందుచేత, మనం హరిజనులకు చేసిన వుపయోగం ఏమిటి అని అడుగుతున్నాను హరిజనులను కరప్టు చేసినది ఎవరు అని అడుగుతున్నాను గ్రాంట్సు అని, ఎడిషనల్ గ్రాంట్సు అని తమకు యిష్టం వచ్చిన వారికి యివ్వడం జరగలేదా అని అడుగుతున్నాను మనం హరిజనులకు ఆయా రంగాలలో ఎంతవరకు ప్రాతినిధ్యం యిస్తున్నాం దేవస్థానాలలో ఎంత ప్రాతినిధ్యం యిస్తున్నాం? హరిజనుల విషయంలో ప్రత్యేకంగా చూడాలి విద్యావిషయికంగా వారు ముందుకు

వచ్చేట్లు చూడవలసిన అవసరమున్నది పల్లెటూళ్లలో కంపల్సరీగా స్కూలుకు వచ్చే ఏర్పాటు చేయాలి వారికి సంబంధించి రెసిడెన్సియల్ స్కూల్సు పెట్టిన నాడు మాత్రమే అది అమలుజేయగలరుగాని, ఉపన్యాసాలు చెప్పడంవలన అది అమలుకాదని నేను మనవి జేస్తున్నాను ఆ విషయంలో మనకు బాధ్యత వుంది వారిని విద్యావంతులుగా చేయవలసిన బాధ్యత మనపైనవుంది డబ్బు వున్నవాడు చదువుకుంటాడు డబ్బు లేనివాడికి చదువు లేదు అనేది కాకూడదు మన సిద్ధాంతం హాస్టెల్స్‌గాని, స్కూల్సుగాని, ప్రజలను విద్యావంతులుగా చేసేందుకు వీలుగా విద్యావిధానాన్ని సరియైన విద్యావిధానాన్ని రూపొందించవలసి వున్నదని మనవిజేస్తున్నాను చెప్పడు మాటలు వినకుండా, నేను చెప్పిన విషయాలను సరిగా అర్థం చేసుకుని, చాడీకోరులకు తావు యివ్వకుండా దేశాన్ని చక్కగా తీర్చిదిద్దే విద్యావిధానాన్ని ఏర్పాటు చేస్తారని ఆశిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను

శ్రీ సి వి కె రావు —ఒక చిన్న క్లారిఫికేషన్, గౌరవసభ్యులు మూర్తిరాజు గారి చేతిలో ఎన్ని స్కూల్సు వున్నాయి ? ఎంతెంత గ్రాంటు ఆయన గవర్నమెంట్ నుండి పొందుతున్నారో క్లారిఫై చేయవలసినదిగా కోరుతున్నాను

శ్రీ సిహెచ్ యస్ ఆర్ వి పి మూర్తిరాజు —ఈనాడు 24 జనరల్ స్కూల్సు, 22 ఓరియంటల్ స్కూల్సు 3 ఎలిమెంటరీ స్కూల్సు, 3 గ్రేడ్-కాలేజెస్ 5 జూనియర్ కాలేజెస్, 3 సాంస్కృత్ కాలేజెస్, ఒక ఫిజికల్ ఏడ్యుకేషన్ కాలేజి ఇంకా పెట్టాలని వున్నది గవర్నమెంటు పెట్టనివ్వలేదు అన్నీ కలిపి 66 అయినవి వంద చెయ్యాలని నా కోరిక నా యొక్క జీవితాశయం దాని కొరకు నేను యీ పని చేస్తున్నాను అది చెయ్యాకుండా చెయ్యాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది

శ్రీ సి వి కె రావు — ప్రభుత్వ సహకారం లేకుండా యిన్ని ఎట్లా సంపాదించారు

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి —అన్ ఎపాయింట్ ఆఫ్ ఆర్డరు సర్ అసలు, సభ్యులు ఏదయినా మంత్రులను అడిగితే సమాధానం చెప్పడం జరగాలిగాని, ఒక సభ్యుడు యింకొక సభ్యుడిని అడగం, అది బేటును మీరు ఎలవ్ చేయడం ఎంత వరకు సమంజసమని అడుగుతున్నాను

శ్రీ సిహెచ్ యస్ ఆర్ వి పి మూర్తిరాజు —ఇప్పుడు అయిదు హైస్కూల్సుకు, 3 గ్రేడ్-కాలేజెస్‌కు గ్రాంటు లేదు అప్పులపాలయినాము గట్టిగా గవర్నమెంటు తల్చుకుంటే నేను ఐ పి పెట్టడానికి సిద్ధంగా వున్నానండి

(Sri B Yella Reddy in the Chair)

Sri A Sreeramulu — Mr Chairman Sir after the highly inspiring speech of Mr Murthy Raju I don t know whether I can make any contribution to this most important subject Education' After ten long years from 1961 to 1971 and after spending Rs 800 crores on Education, the State has been able to increase the literacy rate from 21 2% to 24 56% It means we have been able to increase literacy in the State by 3 54% The All India average is 29 34% and

we are nearly 5% behind this All India average In 1961 it the All India map, we had the fourteenth place In 1961 we have come down to 22nd place among the 30 States of the country, including the Union territories Andhra Pradesh to day occupies the 22nd Place What has happened to Rs 800 crores of money that was spent ? How is it, after wasting so much of money, waiting for nearly 10 years, the literacy rate has not increased more than 3 1/2% It is a serious matter which should have been gone into by the Education Minister and he should have analysed the question and given us the reasons for this sorrowful spectacle this debacle and this criminal negligence on the part of the administration The money spent must certainly produce some results It is really amazing The Education Minister has not made even a casual reference This sorry spectacle is agitating the minds of the Andhra People Even the Press of the State made a comment on the negligence of this administration I don't know whether this was brought to the notice of the Minister That is a very important question I am really very much distressed that Andhra Pradesh is behind even the States like Tripura, Nagaland, Misoram and Orissa and the remedy that is suggested in the note is conversion of nearly 18, 00 single-teacher schools into plural-teacher schools I am quite confident this conversion would only result in adding expenditure to the Government and certainly is not going to add to the literacy rate of the State, because the Government has no control over the education system either at the pre-primary or primary level The Government should have full control over all the educational institutions You cannot have different agencies Right from the very primary level upto the University level the Government should be in full control The Government will have to lay down its policy and prescribe its own target to increase the literacy and at least to reach the All India average before the end of the Vth Five Year Plan If this does not happen the persons responsible must be hauled up, because education to day has become a small industry There is no point in collecting money from the people and swindling and squandering it

10-40 a m Perhaps a very profitable industry at that rate, and everybody simply go as on exploiting the public money that has been placed at the disposal of the Education Minister 21% of the Revenue of the State is being spent on Education which is nearly Rs 100 crores I consider that this is due to three important reasons One is the poverty of the people, the second s the poor quality of the teachers and the third is the criminal negligence of the administration, callous and irresponsible attitude of the Ministers that have headed the portfolio for the past 10 years I want the Minister to give a convincing explanation whether these three or four do not constitute the reasons for the sorry spectacle, for the debacle, for the shameful way in which we find ourselves to-day in the all India context The Minister in his note says that to get over this difficulty of the poverty of the pupils they are giving a book grant of Rs 5 This is really a mockery of the situation Providing Rs 5 for every pupil is not at all sufficient I know that even a third class boy is to-day expected to spend Rs 22 on note books, Rs 10 on text books The minimum necessity is Rs,32 As against the Rs 32 that is necessary for purchasing note books and

text books, the Minister has very graciously come forward to provide a book grant of Rs 5 to attract the pupils and also to provide incentives to the poverty-stricken masses of this State This is certainly not sufficient and this will be a sort of an eye wash, a farce if not a boax on the poverty-stricken people It is not going to give us any credit More amusing if not amazing is the fact that a Committee set-up by the Seminar has made a recommendation This Committee speaks of "informal and non formal" education, Adult education is very important in regard to improving literacy, in primary schools an other schools with illetrate people belonging various avocations who have to be taught the three Rs This Committee on Comprehensive Education Bill has made a recommendation that in view of the magnitude of work involved in the implementation of the above proposals a Directorate or Board of informal and non formal education be established There seems to be a special craze for this Ministry to go on setting up Boards and Boards and Corporations I would request the Minister to kindly stop setting up of these Boards Let us make the existing Boards function effectively and let us have got effectively control and supervise them We try to effectively try to enough of them whenever the Government is confronted with a problem it simply go as on setting up a Board which is something of an escapist attitude Coming to another aspect Sir, I shall only say that the system of education has not undergone a change It has not come in tune with our social objectives The concept of history teaching continues the same It is the same what it was 30 years ago-explaining all the dynasties kings, their wives and their battles but not the socio-economic history of the times History of individuals, history of rulers—these text books are so bad, I must say, that they must be bundled up and dumped into the Hussainsagar This I said, in 1972 and I am again repeating it I shall only read some of the extracts from the text books and I would ask the Minister to tell me whether with these text books "you can manufacture students who stand for socialism and whether you are capable of ushering in socialism in this country," because schools are the factories and the future citizens would come out from these schools and institutions Here is a book on Social Studies of IV class This is an approved book ritler of Germany supported the theory of supramacy to Germany ace Stalin supported socialism Both of them were dictaiors and claimed all political power for themselves They hated democracy This is a refe ence to a friendly country »In Soviet Russia the socialist dictatorship had achieved rapid economic progress but individualimportanc- has been reduced This is what we want our students to know On "Demoratic Socialism" there is s chapter "It is only in the 20th century that efforts have been made in Britain, France, Scandinavian countries, Holland, Belgium, Australia and New Zealand All these are countries which have democracy as their ideal ' These are supposed to be countries whieh have made efforts for ushering in democratic socialism I go to the 9th class Social Studies Here is a chapter on Cornwallis Why not we know something of our own country, something about our own efficient administrators We have a big craze for these foreign rulers and we go on paying them tributes Here is one such tribute paid by the author of this text book,

"Cornwallis organised the judicial system on the European model In district Courts European judges replaced the Indian officials and they were assisted by Indian officers who expounded the Hindu and Mohammadan laws Justice was made easy and cheap This is fantastic nonsense In India justice was always free It is only the Britishers who introduced the Stamp Duty and so on and so forth, They almost imposed a tax In support of this we find even the British Collectors have made certain comments on lord Cornwallis reforms in judicial administration The system of administration of justic introduced by Lord Cornwallis was condemend by Munrod as most expensive vexatious an totally inefficient Another Collector of North Arcot said that " it is cheaper for complainants to submit to the bluncered than to seek redress in a court of law" but yet our great author says 'justice was made very easy and cheap" during Cornwallis s time This is in regard to the language that one finds in text books Dealing with the third Afghan war, it is stated that 'Afghanistan then became one of the international independent States I cannot understan whether there is an international independent State I come to the 10th class ocial Studies I quote from the chapter dealing with the functions of a District Collector ' The Districtcollector issue licences to mercants to sell arms and ammunition an intoxicating drinks like opium ' I want to know whether opium is a drink It a very important function of the District Collector to issue permits for arms and ammunition and intoxicating drinks like opium ? People won t drink opium they would eat There are other items, in the book, they are insignificant If you want I shall read In the present context, Collector is the co-ordinator, chief planner, chief executor, and he is in charge of every welfare activity It is only, reflecting the days of the Police Administration when it is said that the Collector issues permits for intoxicating drinks like opium, etc, I wish Sri Fakruddin Ali Ahmed or Sri Shinde should take this revelation from the author of our textbook The next thing our author refers to is with regard to foodgrains He says " as a result of the creation of Burma and Pakistan as separate countries, the problem of food shortage in the independent union became very acute " Was Burma part of Indian Union at any time, Sir ? But our author thinks creation of Burma and Pakistan has created a big problem of food shortage The next point is with regard to sugar He writrs 'India rank first in the world in sugar prodcution Is it so ? That is why we are having acute food shortage This is how text books are written, Sir Last time I complained that progressive writers like Bernard Shaw are not included in the syllabus and in the curriculum I was happy when this was brought to my notice B Com English text contains some passages from Shaw's book 'Intelligent Woman s Gudie to Socialism' covering about 12 pages University authorities have deleted that particular thing though it is in the syllabus for the purpose of study Another important passage from Chester Bowles' entitled 'Young India has been deleted While deleting some progressive passages from important books, the University has retained discredited, reactionary statements The book entitled 'Money and the Englishman' by Nirab Chowdary is there This gentleman hates India He always goes on praising Britain and the very first sentance of his book says 'interessed as I was in everything

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి —అధ్యక్ష, ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్నటువంటి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడికి కౌన్సిల్‌కు ఉపాధ్యాయ నియోజక వర్గంనుండి జరిగే ఎన్నికలలో ఓటు లేదు సెకండరీ పాఠశాలలలో పనిచేసిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడికి కౌన్సిల్‌కు ఉపాధ్యాయ నియోజకవర్గమునుండి జరిగే ఎన్నికలలో ఓటు ఉంది ఇద్దరు ఒకటే స్కూల్ ఆఫ్ పే లో, ఒకరు రెండవ విధంగా సెలక్టు అయినారు కొంతమంది అదృష్టమును సెకండరీ పాఠశాలలలో సెలక్టు అయి ఉండవచ్చును కొంతమంది దురదృష్టమున ఎలిమెంటరీ పాఠశాలలలో సెలక్టు అయి ఉండవచ్చును ఎలిమెంటరీ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడికి ఓటును తీసివేయటం అన్యాయంగా ఉంటుంది పోయిన సంవత్సరం అనేక పాఠశాలలలో పూర్తిగా సిబ్బంది లేకుండా చాలా ఇబ్బంది పడ్డారు ఉదయగిరిలో జూనియర్ కళాశాలలో సంవత్సరం అంతా ఏకైక ఉపాధ్యాయుడు పనిచేశారు అప్పుడు పోస్టులు ఫిలప్ చేయకూడదని నిషేధం పెట్టారు ఆ నిషేధం తొలగించి అన్ని జూనియర్ కాలేజీలలో ఫస్ట్ గ్రేడ్ కాలేజీలలో అన్ని పోస్టులు ఫిలప్ చేసి విద్యార్థులకు విద్యకు అంతరాయం కలుగకుండా చేయాలని కోరుతున్నాను 1-4-1968 కు పూర్వము ఎలిమెంటరీ స్కూల్సులోగాని హైస్కూల్సులోగాని ఉపాధ్యాయులకు రావలసిన ఎరియర్స్ ఇప్పటికీ రాకుండా తంటాలు పడుతున్నారు ఆ 1-4-1968 అన్న డేట్‌కు కాంక్రిటీ ఏమిటి? 1-4-1968 కు పూర్వము యివ్వవలసిన ఎరియర్స్‌ను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని కోరుతున్నాను భాట్టం శ్రీరామ్మూర్తిగారు సెకండరీ, ఎలిమెంటరీ విద్యకు మంత్రిగా ఉన్నప్పుడు ఒక వాగ్దానం యీ శాసనసభలో చేశారు 1-4-1974 నుండి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు సెలక్షన్ గ్రేడ్ యిస్తామన్నారు 1-4-1974 జరిగిపోయి కొన్ని మాసాలు అయినది ఇపుడు విద్యామంత్రిగా ఉండిన మండలి కృష్ణారావుగారు దానిని అమలు జరపలేదు శాసనసభలో ఇచ్చిన ఆ ఎస్యూరెన్స్‌ను తప్పకుండా వెంటనే అమలు జరపవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను కేవలం సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకే కాకుండా పి ఐ టి. క్రాఫ్ట్స్ టీచర్స్‌కు కూడ ఇటువంటి ఇన్‌సెంటివ్ కల్పిస్తే ఎంతైనా సమంజసంగా ఉంటుంది మనం అప్పర్ ప్రయిమరీ స్కూల్సు పెట్టుకొంటూ పోతున్నాము 5 వ తరగతి తర్వాత 6 వ తరగతి ప్రారంభిస్తున్నాము 6 వ తరగతి పెట్టిన తర్వాత కూడ ఒక సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుడినే నియమించటం జరుగుతున్నది బి ఇడి ని ఇవ్వటం లేదు 7 వ తరగతి పెట్టిన తర్వాత కూడ బి ఇడి ని ఇవ్వటం లేదు గ్రేడ్ టు—తెలుగు పండిట్స్‌ను, గ్రేడ్ టు—హిందీ పండిట్స్‌ను ఇవ్వటం లేదు సిబ్బంది లేకుండా కేవలం నామమాత్రంగా అప్పర్ ప్రైయిమరీ స్కూల్సు తెరచుకుంటూ పోతున్నాము అన్నిచోట్ల బి ఇడి హెడ్‌మాస్టర్స్‌ను, కావలసిన తెలుగు పండిట్స్‌ను, హిందీ పండిట్స్‌ను కావలసిన సిబ్బందిని ఇస్తేనే సక్రమంగా ప్రాథమిక ఉన్నత పాఠశాలలు నిర్వహించటానికి అవకాశం ఉంటుంది ఇంతకుముందు ఎడ్యుకేషన్ సెస్సు అన్నది పంచాయితీరాజ్ సంస్థల చేతిలో ఉండేది ఎలిమెంటరీ స్కూల్సుకు

సంబంధించి ఆ సెస్సు సమితు... ఇచ్చేవారు ఆ సెస్సులో నూటికి 20 వ వంతు కేపిటల్ ఎక్స్‌పెండిచర్ కొరకు పెట్టుకొనేదానికి అవకాశం ఉండేది బిల్డింగ్స్ కట్టుకోటానికి, ఫర్నిచర్ కొనుక్కోటానికి అవకాశం ఉండేది ఇపుడు అది తీసుకు వెళ్ళి డి ఇ ఒ కంట్రోలులో పెట్టారు ఇందులో డ్యూయల్ రోల్ తయారై నది డి ఇ ఒ ఎలాట్ చేస్తేనే ఫర్నిచర్ కొనటానికి అవకాశం ఉన్నది అసలు బిల్డింగ్స్ కట్టటానికే అవకాశం లేకుండా పోయింది దానిమీద నిషేధం పెట్టటం వల్ల కమ్యూనిటీ డెవలప్‌మెంట్ గ్రాంట్ నుండిగాని ఎడ్యుకేషన్ సెస్సులోనుండిగాని బిల్డింగ్స్ కట్టుకో వచ్చునని చెంటనే ఆదేశం ఇస్తే సమంజసంగా ఉంటుందని మనవిచేస్తున్నాను డి ఇ ఒ కంట్రోలు నుండి యీ ఎడ్యుకేషన్ సెస్సు తీసివేసి సమితులకు అప్పచెప్పితే, ఫర్నిచర్ కొనటానికి, భవనాలు కట్టటానికి, అవకాశం కలుగజేయాలని కోరుతున్నాను ఆంధ్ర ప్రాంతం నుండి వచ్చి తెలంగాణా ప్రాంతంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను తెలంగాణా ఉద్యమం సందర్భంగా వారిని ఇక్కడనుంచి ఆంధ్రప్రాంతానికి పంపివేయటం జరిగింది అందుకు అక్కడ ఆంధ్రప్రాంతంలో సూపర్ న్యూమరరీ పోస్టులు క్రియేట్ చేశారు అవి ఇప్పటికీ సూపర్‌న్యూమరీపోస్టులుగానే ఉన్నవి అవి ఎంతకాలం సూపర్ న్యూమరరీ పోస్టులుగా ఉండాలి? ఆ సూపర్ న్యూమరరీపోస్టులలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులకు జీతాలు లేకుండా అల్లాడిపోతున్నారు ఆ పోస్టులను ఎప్పుడు సక్రమ పోస్టులుగా ప్రకటిస్తారు? ఎప్పుడు రెగ్యులరైజ్ చేస్తారని అడుగుతున్నాను ఇంకా అవి ఎంతకాలం సూపర్‌న్యూమరరీ పోస్టులుగా కొనసాగాలని అడుగుతున్నాను మునిసిపల్ పాఠశాలలో – ఆంధ్ర ప్రాంతములో – 50 పర్సెంటు, తెలంగాణాలో 12 20 p m
ప్రభుత్వ పాఠశాలలకు సెంట్ పర్సెంటు గ్రాంటు లభిస్తున్నది ఆంధ్ర ప్రాంతములో మునిసిపాలిటీస్ క్రింద వున్న పాఠశాలలన్నీ ప్రభుత్వము తీసుకుంటే ఈ చిక్కు పోతుందని మనవిజేస్తున్నాను ఏ పరిస్థితులలోనూ మూడు నాలుగు నెలల వరకు అక్కడ జీతాలు రావడము లేదు ఉపాధ్యాయులు అల్లాడిపోతున్నారు, మధ్యలో యీ విధముగా ఉపాధ్యాయులను యిబ్బంది పెట్టడము ఏ మాత్రము శ్రేయస్కరము కాదని మనవిజేస్తున్నాను హైస్కూల్సులో గ్రేడ్-1 తెలుగు పండిట్‌ను నియమించ వలసిన అవసరము ఏంతయినా ఉన్నది. పోస్టును సృష్టించినా వేయడానికి నిరాక రిస్తున్నారు టెన్త్ క్లాస్ వున్న స్కూల్‌లో గ్రేడ్-1 పండిట్ లేకుండా ఎట్లా? గ్రేడ్-1 తెలుగు పండిట్‌ను యివ్వగలిగినవాడే మనము న్యాయము చేసినవారము అవుతాము తెలుగు భాషను ప్రోత్సహించడానికి, ప్రతి హైస్కూలులో గ్రేడ్-1 తెలుగు పండిట్ వుండి తీరాలని మనవిజేస్తున్నాను

టెక్నాలాజికల్ యూనివర్శిటీ విషయము మనము ఒక చట్టాన్ని తయారు జేసుకున్నాము వానికి సంబంధించి ప్రభుత్వమే ఆ చట్టాన్ని ధిక్కరించడము సమంజసము కాదని, ప్రభుత్వము చట్టాలను ధిక్కరించడము ప్రారంభిస్తే ప్రజలు అవలీలగా ధిక్కరిస్తారని మనవిజేస్తున్నాను అందువల్ల దీనిని వరంగల్లులోనయినా పెట్టండి యూనివర్శిటీ కేంద్రం, లేక హైదరాబాదులో ఉంచదలచుకుంటే వెంటనే యాక్టును సవరించండి సవరించకుండా చట్టాన్ని ధిక్కరించడము సమంజసము కాదని మనవిచేస్తున్నాను అంతేకాదు, పాలిటెక్నిక్స్‌ను ఇంజనీరింగు కళాశాలలను తీసుకుంటామని చట్టములో రూపొందించారు కాని, మీరు చట్టానికి భిన్నంగా వడుచు

కుంటున్నారు మీకు ఆ విధముగా తీసుకోవడము ఇష్టము లేకపోతే ఆమెండుమెంటు తీసుకురండి అది బాగా వుంటుంది అంతేగాని, చట్టాని ధిక్కరించడము మాత్రం సమంజసమైన వ్యవహారము కాదని మనవిచేస్తున్నాను ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికి కూడా ఏకోపాధ్యాయ పాఠశాలలు లేని గ్రామాలు కొన్ని వున్నాయి సమర్థులైన వెంగళరావుగారి హయాంలో ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల లేని గ్రామము లేదు అనేది నిరూపిస్తే ఎంతయినా బాగుంటుందని మనవిజేస్తున్నాను సముద్ర ప్రాంతములో హరిజన, గిరిజన ప్రజానీకము వున్న గ్రామాలలో కొన్ని చోట్ల ఏకోపాధ్యాయ పాఠశాలలు పెట్టుకోలేకపోయినాము ఆ కొంత యీ సంవత్సరమయినా తీరుస్తారని ఆశిస్తున్నాను నాంచగు యూనివర్శిటీలకు యిప్పుడు అయిదు యూనివర్శిటీలన్నాము ఒక హరిజన వైస్ ఛాన్సిలర్‌ను చేసుకొగలిగాము ఆయనపై అనవసరమైన నిందారోపణలు చేయడం ప్రారంభించారు ఇది కేవలం అసూయతో, ద్వేషంతో జరుగుతున్నది తప్ప మరొకటి కాదు బుల్లెయ్య గారు ఆంధ్ర యూనివర్శిటీ వైస్ చాన్సిలర్ అయిన తరువాత ఆంధ్ర యూనివర్శిటీని అభివృద్ధి చేశారు పేరుప్రతిష్ఠలు పెచ్చేట్లుగా చేశారు కేంద్రప్రభుత్వం కూడా శభాష్ అనేటట్లుగా ఆంధ్ర యూనివర్శిటీని తయారుజేశారు అటువంటి వ్యక్తిపై దాడి సాగించడం నిరుత్సాహపరచేవిధంగా ప్రచారం చేయడం మంచిది కాదు అక్కడి అభివృద్ధి దీనివలన కుంటుపడుతుందని మనవిజేస్తున్నాను

మండలి వెంకటకృష్ణారావుగారు యింకా 12 క్రాయినింగ్ స్కూల్సు పెడతామన్నారు ఇంకా ఎందుకు? దీనిద్వారా నిరుద్యోగుల్ని సృష్టించడం ఎందుకు? భట్టం శ్రీరామమూర్తిగారు ఎడ్యుకేషన్ మినిస్టర్‌గా వున్నప్పుడు యీ శాసనసభలోనే సొంత ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆంధ్ర ప్రాంతంలో సెకండరీగ్రేడు, హయ్యర్ గ్రేడ వారు 12 వేలకుపైగా నిరుద్యోగులున్నట్లుగా చెప్పారు వేల సంఖ్యలో మనం యీ విధంగా నిరుద్యోగుల్ని సృష్టిస్తూపోవడం మంచిదికాదు ఇన్ని వేలమంది నిరుద్యోగులుగా వుండగా యింకా 12 శిక్షకాలయాలను ఏర్పాటు చేస్తామనడం, యింకా నిరుద్యోగుల్ని సృష్టిస్తూపోతామనడం సమంజసం కాదు ఇప్పుడు హయ్యర్ గ్రేడు క్రాయినింగ్ ఆగిపోయింది హయ్యర్ గ్రేడులో క్రాయినింగ్ పొందినవారు ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని వేలమంది యింకా నిరుద్యోగులుగా వున్నారు హయ్యర్ గ్రేడువారికి, సెకండరీగ్రేడువారికి మనం పూర్తిగా ఉద్యోగాలు చూపించవలసిన బాధ్యత ఎంతయినా వున్నదని మనవిజేస్తున్నాను

ఎయిడెడ్ పాఠశాలల విషయం చాలా ఘోరంగా వున్నది మూర్తిరాజుగారు ప్రభుత్వానికి సవాలు చేశారు తనకు 66 విద్యాసంస్థలువున్నవని ప్రభుత్వం తనకు ద్రోహం చేసినదని 32 లక్షల రూపాయలు తనకు రావాలని చెప్పారు బహుశా, ఆయన మంత్రిగా వుండివుంటే అటువంటి సవాలు చేసేవారు కాదేమో, ఒకవైపున గుత్తాధికారం తీసుకుని 66 సంస్థలు తీసుకుని ప్రభుత్వంపై సవాలు చేశారు అంటే యిది ప్రజాస్వామ్యమా? ఇంతకంటే ఒక వ్యక్తి నిరంకుశత్వం క్రింద 66 సంస్థలు నడవడంకంటే ప్రభుత్వమే నిర్వహించగలిగితే బ్రహ్మాండంగా ఉంటుంది అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో వున్న ఎయిడెడ్ విద్యా సంస్థలు- కళాశాలలుగాని, హైస్కూల్సుగాని, ఎలిమెంటరీ స్కూల్సుగాని, అన్నిటినీ ప్రభుత్వం

వెంటనే తీసుకోగలిగితే బ్రహ్మాండంగా ఉంటుంది ఆ విధంగా తీసుకోలేకపోతే యిచ్చే ఎయిడ్ నేరుగా టీచర్సుకే జీతాలక్రింద యిచ్చేస్తే బాగుంటుంది ఈ మేనేజిమెంట్సు చేతికి యీ డబ్బు అప్పగిస్తే వారు దానిని స్వాహా చేసి టీచర్సుకు ముట్టకుండాచేసి టీచర్సు ఆకలిబాధతో అల్లాడుతూవుంటే ప్రభుత్వం చూస్తూ వూరుకోవలసిన పరిస్థితి ఏర్పడ్డాని కాబట్టి ఎయిడెడ్ పాఠశాలను ప్రొవిన్షియలైజ్ చేస్తే చేయండి లేకపోతే నేరుగా ఆ ఉపాధ్యాయులకే జీతాలు ముట్టేటట్లుగా చేయండి మధ్యవర్తులు అనవసరమని మనవిజేస్తున్నాను ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని చోట్ల జూనియర్ కళాశాలలు హైస్కూల్సు కలిసి నిర్వహిస్తున్నారు దీనివలన, జూనియర్ కళాశాలలకు వచ్చే ప్రత్యేక ప్రతిపత్తి కోల్పోవడం జరుగుతున్నది కళాశాల విద్యార్థిని జెంటిల్‌మన్ అని వ్యవహరిస్తారు అటువంటి వారిని తీసుకొచ్చి ఆరు నుంచి పది వరకు వున్న క్లాసులతో కలిపిపెడుతున్నారు దీనివలన, కళాశాల వాతావరణం కలుషితమయ్యే అవకాశం కనబడుతున్నది అందువలన, వీలయినంత వరకు జూనియర్ కళాశాలలను, హైస్కూల్సును వేరు చేస్తే బాగుంటుంది ఒక ప్రిన్సిపాల్ క్రిందనో, ఒక హెడ్‌మాస్టర్ క్రిందనో హైస్కూల్సును జూనియర్ కళాశాలలను కలిపి వుంచడం మంచి వాతావరణం సృష్టించలేదని మనవిజేస్తున్నాను

ఈ టీచర్సు సెలెక్షన్స్ విషయంలో అనేక చిక్కులకు గురి అవుతున్నారు ఉపాధ్యాయుడు సెకెండరీ గ్రేడులో చేరేటప్పుడే ఆయన యాంటిసిడెంట్స్ వెరిఫై చేస్తే బాగుంటుంది అట్లాగాకుండా, సెకండరీ గ్రేడు ట్రెయినింగ్ అయిన తరువాత, ఆ కోర్సు అంతా, ఆ శిక్షణ అంతా అయిపోయిన తరువాత, ఉద్యోగానికి సెలెక్టు అయిన తరువాత, యాంటిసిడెంట్స్ కొరకు పోలీసుకు రిఫర్ చేస్తున్నారు అప్పుడు పోలీసువారు ఈయన కమ్యూనిష్టుఅని, జనసంఘ్ అని వ్రాస్తారు అప్పుడు అతన్ని తీసివేయడానికి ప్రయత్నాలు జరుగుతవి సెకెండరీగ్రేడు అయిన తరువాత, ఆయన ఒక సంవత్సరం ఉద్యోగం చేసిన తరువాత, అప్పుడు ఆయని యాంటిసిడెంట్స్ వెరిఫై చేయడం మంచి సాంప్రదాయం కాదు ట్రెయినింగ్‌లో చేరేటప్పుడే ఆయన మంచివాడా, చెడ్డవాడా అనేది విచారించి చేర్చుకోవడం మంచిది ఆ విధంగా చేయడం మంచిదని మనవిజేస్తున్నాను

ఈ పంచాయితీరాజ్ సంస్థలలో ఉపాధ్యాయులకు యియర్లీ ఇంక్రిమెంట్సు, పే ఫిక్సేషన్, సర్వీసు రెగ్యులరైజేషన్ డిక్లరేషన్ ఆఫ్ ప్రొబేషన్ జరగడంలేదు, అనవసరమైన జాప్యం జరుగుతున్నది ప్రభుత్వం ఖచ్చితమైన ఆదేశాలు జారీచేసి పంచాయితీరాజ్ సంస్థలలోవుండే కార్యదర్శులకు బి డి ఓస్‌కు, వీటిని వెంటనే అమలు జరిపేటట్లు చూడాలి ఆలావారు చేయకపోతే కఠినమైన చర్యలు తీసుకోవాలి ఆదేవిధంగా ప్రొవిడెంట్ ఫండ్ పట్టుకుంటున్నారు కాని, ఏ సమయానికి జనరల్ ఫండ్స్ లేకపోవడంవల్ల వారు నిరాకరిస్తున్నారు ఈ విషయంలో పట్టుదలతో మన విద్యామంత్రిగారు ప్రయత్నం చేసి, ప్రతి సమితిలోనూ, ఆయా ఉపాధ్యాయులకు సంబంధించి ప్రావిడెంట్ ఫండ్ జిల్లా పరిషత్తుకు రెమిట్ చేయించవలసిన అవసరమున్నది డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ పోస్టు అనవసరంగా ఖాళీగా పెట్టురున్నాం ఎందుకు ఖాళీగా పెట్టుకున్నామో అర్థం కావడంలేదు డైరెక్టర్ ఆఫ్ ట్రెయినింగ్ అండ్ ఎంప్లాయ్‌మెంట్‌ను ఎడిషనల్ చార్జిగా పెట్టారు ఇవి రెండూ

ఒక వ్యక్తి కూడడం చిన్న విషయంకాదు ముఖ్యమంత్రిగారు యీ డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ పోస్టును భర్తీచేయడానికి పూనుకోవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను ఎడ్యుకేషను డైరెక్టొరేటులో హయ్యర్ ఎడ్యుకేషనుకు ఒకరు, పబ్లిక్ ఇన్‌స్ట్రక్షనుకు
12-30P M ఒకరు—యిద్దరు డైరెక్టరులు ఉన్నారు సెకండరీ విద్య, ఎలిమెంటరీ విద్యగానూ హయ్యర్ ఎడ్యుకేషనుగానూ డైరెక్టరేట్ చెశారు కానీ అప్పుడు మళ్లా ఒక్కరే వున్నారు ఆ రెండింటిని ఎమాల్గమేట్ చేసేశారా లేకపోతే ఆ పోస్టును ఫిలప్ చేస్తారా ? కేవలం ఒకరినే రెండు పోస్టులూ చూచుకోమంటే మంచిదిగా ఉండదు ఎంతోకాలం ఎడిషనల్ ఛార్జిగా పెట్టితే బాగుండదు కళాశాలలోగానీ, హైస్కూల్సులో గానీ విపరీతంగా డొనేషన్సు తీసుకొంటున్నారు ప్రభుత్వం మా ఎయిడ్ కావాలంటే డొనేషన్స తీసుకోకూడదని తప్పకుండా ఆదేశాలివ్వాలి వారు డొనేషన్సు తీసుకొంటూ వుంటే వెంటనే ప్రభుత్వ ఎయిడ్ ఉపసంహరించుకోవడం ఎంతయినా సమంజసంగా ఉంటుందని మనవిచేస్తున్నాను ఎలిమెంటరీ పాఠశాలలలో కండక్టర్సు అనేవారున్నారు—ఆయాలు వారు చిన్న పిల్లలను బడికి తీసుకువెళ్లే ఆడవారు, వారికి ఎప్పటినుంచో జీతం పెరగలేదు బ్రిటిషువారి హయాములో వుండే 25 రూపాయలే యిప్పుడు కూడా యిస్తున్నారు ప్రతీ హైస్కూలుకూ గార్డెనర్ వాచ్‌మాన్ వంటి కంటింజన్సీ స్టాఫ్ ఉంటారు ప్యూను పోస్టు కాళీ ఏస్తే వారినుంచి ప్రమోటు చేయవచ్చు ఏ ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజినో పిలిచి ప్యూను పోస్టు భర్తీ చేసుకొంటున్నారు కానీ యీ కంటింజన్సీ స్టాఫ్‌కు ప్రమోషను యివ్వడంలేదు ప్రతి ప్రభుత్వం కూడా యీ విద్య విషయంలో ఎక్స్‌పెరిమెంటు చేయడానికి ప్రయత్నిస్తున్నది దానివల్ల విద్యార్థులు బాధపడుతున్నారు ఒక ప్రభుత్వం ఇంటర్మీడియేటు పెడుతుంది యింకొక ప్రభుత్వం పియుసి పెడుతుంది—యీ విధంగా ఎక్స్‌పెరిమెంటు చేసుకొంటూ పోతున్నారు వారు విద్యామంత్రిగా ఉండగా ఒక క్రొత్త పద్ధతి పెటి వారు ప్రజలలో కలకాలం జ్ఞాపకం ఉండాలని చేస్తుంటారు కేవలం తన పేరే శాశ్వతంగా ఉండాలనే ఉద్దేశంతో కాకుండా విద్యార్థులలో అభివృద్ధి కరమైన మార్పు ఎట్లా తీసుకురావాలని ఆలోచించి, దేశం ముందుకు పోయే విధంగా చేయవలసి వుంటుంది సంవత్సర సంవత్సరానికి ఎక్స్‌పెరిమెంట్సు చేయకుండా కొన్ని సంవత్సరాలైనా ఒకే పద్ధతిలో నడిపించాలని కోరుతున్నాను

తరువాత యీ యూత్ సర్వీసెస్ అనేది కేవలం ఒక ఫ్రాడ్ ఉదాహరణ చెప్పాలంటే ఏ చెరువు రిపేరుకనో 12 వేలు రూపాయలిస్తారు, అందులో విద్యార్థులకు టిఫిన్సుకూ చార్జీలకూ కొంత ఖర్చయిపోతుంది మధ్యలో తినేస్తారు చాలావరకూ—విద్యార్థులకు కూడా మిట్టడం లేదు 12 వేల రూపాయలు వారికిచ్చే బదులు ఆ గ్రామస్థులకు ఇస్తే వారు ఆ చెరువును రిపేరు చేసుకోడానికి సిద్ధంగా ఉంటారు ప్రచారంకోసం యూత్ సర్వీసెస్ అని పెట్టి చెరువు కోసమో, రోడ్డు కోసమో 12 వేలు యిస్తే అందులో ఏ నాలుగు వేలతోనో పని చేయడం, మిగతాది కనిపించకుండా పోవడం జరుగుతోంది

ఉర్దూ టీచర్సు కావాలని ఎక్కడ అడిగినా యివ్వలేము అంటున్నారు ముస్లిం పాపులేషన్ ఎక్కువగా ఉన్న గ్రామాలతో ఆప్పర్ ప్రైమరీ స్కూల్సులో గానీ ప్లూరల్ టీచరు స్కూల్సులోగానీ ఉర్దూటీచర్ పోస్టు యివ్వడం ఎంతైనా అవసరం

తరువాత టీచర్స్‌యొక్క సీనియారిటి లిస్టుప్రకారం హెడ్‌మాష్టర్సుగా ప్రమోషన్సు చేయాలి ప్రతి సమితిలోనూ సీనియారిటీ లిస్టు ప్రిపేర్ చేసి ఆ ప్రకారం యివ్వాలిగాని సమితి అధ్యక్షునికో, బి డి ఓ కో అనుకూలంగా ఉన్నవారిని కొంత మంది జూనియర్స్‌నుకూడా—సీనియర్సునుకాకుండా—హెడ్‌మాస్టర్సుగా వేస్తున్నారు పది, ఇరవై సంవత్సరాల సర్వీసు వున్నవారిని అసిస్టెంట్సుగా వేస్తున్నారు హెడ్ మాస్టర్సుకు అలవెన్సులుకూడా యిస్తున్నారు కాబట్టి—హెడ్ ఆఫ్ ది ఇన్‌సిట్యూషన్ అనే గౌరవంకూడా ఉంటుంది కాబట్టి సీనియారిటి లిస్టు తయారుచేసి దానిప్రకారమే హెడ్‌మాస్టర్సు నియామకం జరిపించాలని కోరుతున్నాను

ప్రతి కాలేజీలోకూడా ఇంగ్లీషుమీడియం సెక్షను ఉండటం చాలా అవసరం ఐ ఏ యస్ కు మన విద్యార్థులు వెళ్లాలంటే ఇంగ్లీషు చాలా అవసరం కాంపిటీటివ్ ఎగ్జామినేషనుకు అన్ని రాష్ట్రాలనుంచి అభ్యర్థులు వస్తారు కాబట్టి, మాతృభాషలో అక్కడ అవకాశం లేదుకాబట్టి ప్రతి కళాశాలలోనూ స్ట్రెంగ్త్ వున్నా లేకపోయినా కూడా ఒక యింగ్లీషు సెక్షను పెట్టితీరాలనే పద్ధతి పెట్టుకుంటే బాగుంటుంది

సెనేటులలో, సిండికేటులలో విద్యార్థులకు రిప్రజెంటేషను యిస్తామన్నాము ఇది జాప్యం చేయకుండా చేయాలి ఇది కేవలం నినాదమని విద్యార్థులు మనలను అపార్థం చేసుకోకుండా అపోహపడకుండా వీలయినంతత్వరలో—ఒకవారం రోజులలోనే లేక వీలుంటే యిప్పుడే ఒక ప్రకటన చేస్తే బాగుంటుంది చట్టం సవరించుకోవాలంటే అసెంబ్లీలోకి తెచ్చుకోడానికికూడా అవకాశమున్నది అదికూడా తెలిస్తే బాగుంటుందని చెబుతున్నాను

ప్రతి తాలూకా హెడ్‌క్వార్టర్సులోనూ జూనియరు కళాశాల లేదు ఇట్లా 27 చోట్ల లేవు వెంటనే యేర్పాటు చేయాలని కోరుతున్నాను

శ్రీ కె రంగదాసు —అధ్యక్ష, లోకల్ కాండిడేట్ అనేదానిమీద నిర్ణయం జరిగినట్లు పేపర్లో వచ్చేసింది పబ్లిక్ ఎగ్జామినేషన్సు 7 వ క్లాసునుంచి ప్రారంభమవుతాయి ఆ క్లాసులో చదువుకున్నప్పటినుంచి నాలుగు సంవత్సరాలూ అదేదో వారు చెప్పి అలజడి దూరం చేయాలి తరువాత సెంట్రల్ యూనివర్సిటీ రాలేదు ఇప్పుడున్న యూనివర్సిటీ కాలేజీలలో ఒత్తిడి ఎక్కువ అవుతోంది కాబట్టి అదనంగా క్లాసులు తెరచికానీ, అదనంగా కాలేజీలు తెరచిగానీ ఒత్తిడి లేకుండా ప్రభుత్వం చేస్తుందా?

శ్రీ జె వెంగళరావు —అధ్యక్ష, రంగదాసుగారు చెప్పినట్లుగా 7 వ తరగతి పబ్లిక్ ఎగ్జామినేషనుకు ఎప్పియర్ అయిన తరువాత 4 సంవత్సరాలు. ఇంకా టీచెయిల్సు వస్తున్నాయి వచ్చిన తరువాత తెలుస్తుంది

సెంట్రల్ యూనివర్సిటీ రావడమనేది సెపరేట్ యిస్యూ ఐనప్పటికి హైదరాబాదు సిటీలోగాని, యూనివర్సిటీలోకాని సీట్సుకు యిబ్బంది లేకుండా అవసరమైతే ఎంత ప్రొవిజను కావాలంటే అంత ప్రొవిజను యిచ్చి సీట్సు సౌకర్యం కలిగించడానికి ప్రభుత్వం వెనుకాడదు ఎవరికి—సీటు దొరకలేదు అనేది రాకుండా ప్రభుత్వం ఎంత డబ్బు అయినా ఖర్చు చేయడానికి వెనుకాడదు గౌరవ సభ్యులు దీనిని గురించి అనవసరంగా ఆందోళన పడవద్దని మనవిచేస్తున్నాను

శ్రీ ఎం వి కృష్ణారావు —అధ్యక్ష, రెండు రోజులుగా విద్యాశాఖ డిమాండుపై జరిగిన చర్చలలో 34 మంది గౌరవ సభ్యులు పాల్గొని అనేక సూచనలు చాలా కన్‌స్ట్రక్టివ్ సూచనలు చేశారు వారందరికి నా అభినందనలు కొంతమంది తీవ్రంగా విమర్శ చేయడం కూడా జరిగింది సి వి కె రావుగారు కొంచెం తీవ్రంగా మాట్లాడారు ఆయనకు కొన్ని ప్రమాణాలు కావాలి విద్యారంగం బాగు చేస్తే బాగుంటుంది అని చెప్పడం జరిగింది ఏమి ప్రమాణాలు అని అప్పుడు నేను వారిని అడగడం జరిగింది అప్పుడు వారు సమర్థుడైన విద్యామంత్రి కావాలి, విద్యార్థిగా బహుళ ప్రచారం చేసేవారుగా ఉండాలి, పాఠ్యపుస్తకాలు సరిగా వుండాలి అని చెప్పారు చాలా సంతోషం, సమర్థుడైన విద్యామంత్రి కావలసినదే అయితే నేను సామాన్య కార్యకర్తను సి వి కె రావుగారివంటి విద్వాంసుడ్ని కాను, ఈశ్వరీ బాయిగారివంటి మేధావినీకాను. నేను సామాన్య కుటుంబంలో జన్మించి సామాన్య ప్రజలలో తిరిగి సామాన్య కార్యకర్తగానె రాజకీయాలలోకి వచ్చినవాడను అందుచేత నేను సామాన్యమైన మనిషిని అయితే వూర్యులు, పెద్దలు అయిన వెంగళరావు గారు నాకు యీ బాధ్యత అప్పజెప్పారు క్రిందటిసారి పి వి నరసింహారావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు నేను సాంఘిక సంక్షేమశాఖ కావాలని అడగడం జరిగింది సామాన్య ప్రజలకు ఏదో సహాయం చేయాలనే ఉద్దేశంలో వున్నవాడను కాబట్టి, నా అభిరుచినిబట్టి వారు యివ్వడం జరిగింది పెద్ద యిరిగేషనో ఏదో యిద్దామనుకుంటే యిది ఆడుగుతావేమిటి అన్నారు వారు ఐనప్పటికీ నేను సాంఘిక సంక్షేమశాఖ తీసుకోవడం జరిగింది ఈసారి కూడా ప్రజలకు అందుబాటులో వుండేందుకు వీలైన పదవి కావాలని నేను కోరడం జరిగింది నేను ఏదో యిస్తున్నాను అన్నారు శ్రీ వెంగళరావుగారు నేను వారి ఆజ్ఞను శిరసావహించి యీ శాఖ తీసుకోవడం జరిగింది విద్యావంతులు మేధావులు మున్నగు చాలా పెద్దల మధ్యలో మెలగవలసిన శాఖ యిది అని నాకు తెలుసు ఐతే ఒక సంతృప్తి ఏమిటంటే —ఇదికూడా అట్టడుగున వున్న ప్రజలకు సంబంధించినదే అని వారి విద్యా విషయానికి సంబంధించిన శాఖ కావడం వల్ల విద్యాశాఖ ద్వారా కొంత సేవ చేయడానికి అవకాశం దొరుకుతుందనే ఉద్దేశంతో వారిచ్చిన బాధ్యతను స్వీకరించడం జరిగింది సమర్థత విషయంలో మేధావి అయితేనే సమర్థుడు అవుతాడో, విద్యావేత్త అయితేనే సమర్థుడు అవుతాడో, ఈ విషయాలపై నేనేమీ చెప్పలేను కాని నా శాయశక్తులు ఉపయోగించి వీలైనంతవరకు సమర్థవంతంగా ఈ శాఖను నిర్వహించాలనే ప్రయత్నం చేస్తానని చెబుతున్నాను ఈ విషయం భవిష్యత్తే నిర్ణయం చేస్తుందని మనవిచేస్తున్నాను విద్యార్థులతో విస్తృత సంబంధాలుండాలని వారితో కాంటాక్ట్స్ ఉండాలని చెప్పారు ఈ శాఖ తీసుకుని 173 రోజులైనది గత శాసనసభా సమావేశం సమయంలో కొద్దిరోజులు మినహా ఇంతవరకు ఆంధ్ర ప్రదేశ్‌లో నలుమూలలలో తిరిగి దాదాపు 200-250 సంస్థలను చూడడం జరిగింది. 500 వరకు విద్యార్థుల సమావేశాలలో పాల్గొని ఎడ్రస్ చేయడం జరిగింది విద్యా మంత్రిగా కాకుండా ఒక విద్యార్థిగా, నేర్చుకోవాలని, విషయాలు తెలుసుకోవాలని అవగాహన చేసుకోవాలనే ఉద్దేశ్యంతో విస్తృతంగా పర్యటన చేయడం జరిగింది అనేక విద్యా సదస్సులను పెట్టడం కూడా జరిగింది ఉపాధ్యాయుల సమస్యలను విద్యార్థుల

12 40 p m

సమస్యలను తెలుసుకుని ఆలోచన చేయడం జరుగుతోంది ఈ సందర్భంలో వీరం దరూ ఇస్తున్న సహకారానికి ఎంతో సంతోషంగా ఉందని మనవిచేస్తున్నాను పార్య పుస్తకాలు సరిగా లేవని ఒక విషయం చెప్పారు శ్రీరాములుగారు అందులో ఉన్న లోపాలను కూడా చూపించారు శ్రీకృష్ణగారు కూడా ఆ విషయం ప్రస్తావించారు కొన్ని సరైన పద్ధతులో లెని మాట వాస్తవమే మన ఆశయాలకు అనుగుణంగా పార్య పుస్తకాలు లేవు కొన్నింటిలో పొరపాట్లు కూడా ఉంటున్నాయి వీటిని రెక్టిఫై చేయడానికి తప్పనిసరిగా చర్య తీసుకుంటానని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను మేధావంతులైన సి వి కె రావుగారు నిర్మాణాత్మకంగా ఇంకా మంచి సూచనలు చేస్తా రని ఆసుకుంటే వారు ఈ మూడు సూచనలు మాత్రమే చేసారు ఈ శాఖను సరైన పద్ధతిలో పెట్టాలనే ఆలోచన చేస్తున్నాం మన రాష్ట్రంలో రెండుసార్లు ఆందోళన వచ్చింది రెండుసార్లు వాటిలో విద్యార్థులు ఎక్కువగా చేరే అవకాశం కలిగింది వారి విద్యాభ్యాసానికి దెబ్బ తగలకుండా కాకుండా విద్యార్థులలో క్రమశిక్షణ తీసివేసిపోయింది ఉద్యోగి లోకం అవినీతికి మాల్ ప్రాక్టిసెస్‌కు అలవాటైపోయింది వీలైనంతవరకు విద్యా సంస్థలలో మాల్ ప్రాక్టిసెస్ తగ్గించి అవినీతి కార్యక్రమాలకు విద్యార్థులు పాల్పడకుండా చేయవలసిఉంది స్టాండర్డ్సు పెంచాలంటే ముందుగా మోరల్ స్టాండర్డ్సు పెంచవలసి ఉంది ఈసారి కొంచెం స్ట్రిక్ట్‌గా పరీక్షలు జరిపించడం జరిగింది కొంత బాధ కలిగినా విద్యార్థులు చాలా సహకరించారు ఐదారు సంవత్సరాలుగా అలవాటు పడ్డాం ఒక్కసారిగా మానివేయాలంటే ఎట్లా అని విద్యార్థులు కొందరు నాతో కూడా అన్నారు వీరందరూ సహకరించారు కాబట్టి, ఎక్కడైనా కొద్ది లోపాలు జరిగినా, ఎస్ ఎస్ సి ఇంటర్మీడియట్ పరీక్షలు సక్రమంగానే జరపడం జరిగింది ఏచ్చే సంవత్సరం నుంచి గౌరవ సభ్యుల సహకారం లభిస్తే సక్రమమైన పద్ధతులలో పరీక్షలు జరపడానికి ప్రయత్నం చేద్దాం మోరల్ స్టాండర్డ్సును పెంచుకోవలసి ఉంది మోరల్ క్లాసెస్ పెట్టాలని అన్నారు ఇదివరలో పెట్టారు మరల కావాలంటే పెట్టవచ్చును మోరల్ స్టాండర్డ్సు పెంచడం విషయంలో తల్లిదండ్రుల కృషి కూడా కావలసి ఉంది బోలారంలో జరిగిన సంఘటన చెబుతాను తల్లిదండ్రులు ఎంతో సహకరించారు కాలేజీలో జరిగిన పరీక్షలలో కాపీ కొట్టనివ్వకపోతే పరీక్షలకు రామని పిల్లలు అన్నారు బైటకు వచ్చేస్తే అక్కడ ఉన్న ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు చెబితే ఇదంతా మీకెందుకు అని చెప్పి పిల్లలను పరీక్షలకు పంపడం జరిగింది తల్లిదండ్రులు కూడా గ్రహించారు చాలా త్వరపడుతున్నారు కనుక తల్లిదండ్రులు పూర్తి బాధ్యత వహించవలసి ఉంది స్టాండర్డ్సు పెంచాలంటే టీచర్లు బాధ్యత వహించాలి కొన్ని స్కూల్సు సరిగా పని చేయని మాట నిజమే సింగిల్ టీచర్ స్కూల్సు కావాలని అన్నారు పెడుతున్నాం అయితే ఉన్న ఒక టీచరు సెలవు పెడితే రెండవ వాడెవ్వడూ ఉండడు డబుల్ టీచర్ స్కూల్సు కావాలని మరొక ప్రక్క చెబు తున్నారు చాలా గ్రామాలలో సింగిల్ టీచర్ స్కూలైనా లేదు, దానినైనా పెట్టాలని ప్రజలనుంచి విజ్ఞాపన వస్తున్నది ఉపాధ్యాయులు సరైన పద్ధతిలో పిల్లలకు విద్యాభ్యాసం గరపే చర్య తీసుకోవలసి ఉంది అందుకు సూపర్‌విజన్ కట్టుదిట్టం చేయవలసి ఉంది విద్యాశాఖను క్రిందినుంచి పైవరకు స్ట్రీంలైన్ చేయాలనే అభిప్రాయం ఉంది సూపర్‌వైజ్ చేయడానికి సరైన స్టాఫ్‌ను వేసి వేరే కార్యక్రమం

రూపొందించాలని చూస్తున్నాం అప్పుడు కొంతవరకు మోరల్ స్టాండర్డ్స్‌తోపాటు విద్యా ప్రమాణాలు కూడా పెరుగుతాయని మనవి చేస్తున్నాను అసలు విద్య అనేది మన ఆశయానికి అనుగుణంగా ఉండాలని శ్రీ కృష్ణ గారు చెప్పారు ఇది చాలా పెద్ద సమస్య జాతీయ సమస్య కేంద్ర ప్రభుత్వం ఇందులో ఆలోచన చేయవలసిన అవసరం ఉంది వారు చెప్పింది నిజమే మన ఆశయానికి అనుగుణంగా విద్య లేకపోతే ఉపయోగపడదు కొంత మంది గౌరవ సభ్యులు చెప్పినట్లు, గుమాస్తాలను తయారు చేసే విద్యను అంటిపెట్టుకుని చేస్తున్నామనే ఆరోపణలో నిజం లేకపోలేదు మార్పు కావాలి ఏ మార్పు చెస్తున్నా విద్యకు సంబంధించె ఎక్స్‌పెరిమెంట్స్ చేస్తున్నామనే ఆరోపణ కూడా లేకపోలేదు మన ఆశయానికి అనుగుణంగా మార్పులు చేద్దాం అనుకుంటే మరొక రకంగా తయారవుతున్నాయి సరైన రూపకల్పన విద్యా విధానంలో చేయలేక పోయాం తొందరపడి మార్పులు చేయకుండా — ఇప్పటికే ఎన్నో మార్పులు జరిగాయి కనుక — తొందరపడకుండా నెమ్మదిగా ఆలోచన చేసి క్రింది నుంచి పునాది వేసుకుని ఒక పద్ధతికో పోవాలి రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి చెప్పారు అవి బాగా పని చేస్తున్నాయి ఉన్న మూడు పారశాలల్లోను రెంటిని నేను చూశాను సర్వేలో చెళ్ళిన వారందరూ పరీక్ష మొదటి తరగతిలో పాసైనారు ప్రతి సమితి నుంచి ఇద్దరు బాలురను తీసుకుంటున్నాం వీటిని ఎక్కువ చేయాలని అడుగుతున్నారు అది న్యాయం కూడా దేవస్థానాల వారిని అడుగుతున్నాం వారి డబ్బు తీసుకుని ఇంకా రెసిడెన్షియల్ స్కూల్సును పెట్టాలనే ఆలోచన ఉంది టి టి డి చేర్మెన్‌గారు ప్రొద్దుటె వచ్చారు ఒక రెసిడెన్షియల్ స్కూలుకు వారు ఫండ్సు ఇవ్వడానికి అంగీకరించారు స్థోమతు కలిగిన దేవాలయాల నుంచి నిధులను సంపాదించి రెసిడెన్షియల్ స్కూల్సును ఎక్కువ చేసుకోవలసిన అవసరం ఉంది అందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి కనీసం మూడు పారశాలలనైనా పెట్టాలనే ఉద్దేశంతో ఇండియా గవర్నమెంటుతో సంప్రదిస్తున్నాం వారు కొంత డబ్బు ఇస్తున్నారు వారు డబ్బు ఇస్తే మూడు స్కూల్సు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాం స్టాండర్డ్సు పెంచడానికి రెసిడెన్షియల్ స్కూల్సు పెట్టడం అనేది ఒక చర్య ప్రాథమిక పారశాలలు, హైస్కూల్సు సమితుల, జిల్లా పరిషత్తుల యాజమాన్యంలో నడుస్తున్నాయి ఉద్దేశం ఏమిటంటే — లోకల్‌గా ఉన్న ఆ సంస్థల నాయకుల పరిస్థితులను పరిశీలన చేసుకుని అక్కడ స్థానిక ప్రజల సహకారం తీసుకుని విద్యాభివృద్ధికి తోడ్పడతారనే ఉద్దేశంతో పంచాయతీ రాజ్ వ్యవస్థకు మునిసిపాలిటీలకు ఈ స్కూల్సు ఇవ్వడం జరిగింది కొన్ని చోట్ల మనం ఇస్తున్న అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నవారు లేకపోలేదు

శ్రీ బి ఎల్లారెడ్డి —చాలా ఎక్కువ చోట్ల జరగడంలేదు

శ్రీ వంకా సత్యనారాయణ —90 శాతం పెయిల్యూర్

శ్రీ ఎమ్ వి కృష్ణారావు —మిస్‌యూజ్ అవుతోంది జరగడంలేదని నేను అనడంలేదు సక్రమమైన పద్ధతిలో జరగడానికి చర్యలు తీసుకోవలసి ఉంది నిన్న ఈరోజు చాలా మంది చెప్పారు-జిల్లా పరిషత్తులో జరిగే ట్రాన్స్‌ఫర్స్

గురించి ప్రభుత్వ ఉత్తరువును కూడా ఖాతరు చేయకుండా చేస్తున్నారని చెప్పారు ఏ పద్ధతిలో పోతే సరిగా ఉంటుంది, సక్రమంగా ఉంటుంది అని ఆలోచన చేయాలి కాని పంచాయతీ రాజ్ నుంచి ఒకేసారి విద్యను తీసుకోవాలంటే కాదు తీసుకుంటే మాత్రం ఏమి చేస్తాం? తరువాత ఎవరికి అప్పగించాలి? స్థానికాధికారులకు సాధ్యపడుతుందా? 8-9 పంచల స్కూల్సు డిఇవో కంట్రోలు చేయగలడా? స్థానిక ప్రజల సహకారం వస్తుందా? ఇటువంటి అనేక సమస్యలున్నాయి ఇవన్నీ ఆలోచించి పంచాయత్ రాజ్ వ్యవస్థకు ఎడ్యుకేషను యివ్వడం 12 50 p m
జరిగింది స్థానికంగా ఉండేవారు ఉత్సాహం తీసుకునే అవకాశం లేదు సక్రమంగా నడిపించడానికి ఏమి చేయాలని ఆలోచిస్తున్నాం పరిపూర్ణమైన కార్యక్రమాన్ని త్వరలో పంచాయత్ రాజ్ డిపార్టుమెంటువారు ఎడ్యుకేషను డిపార్టుమెంటు కూర్చుని ఒక రూపకల్పన చేస్తారని ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను

శ్రీ ఎం నాగిరెడ్డి —పాత మంత్రివర్గం కూడా యిదే చెప్పింది అందులో వారు కూడా సభ్యులు

శ్రీ ఎం వి కృష్ణారావు —పీరిప్పగారు యూనివర్సిటీ మీద మాట్లాడారు వరంగల్లు పి జి సెంటరును గుంటూరు పి జి సెంటరును రెండు యూనివర్సిటీలు చేస్తున్నారు అనంతపూర్ పి జి సెంటరును ఎందుకు చెయ్యని అడగడం జరిగింది యూ జీ సీ ప్రమాణాల ప్రకారం ఒక యూనివర్సిటీ చేయాలంటే 30 కాలేజీలైనా ఉండాలి ఆంధ్రలో 79 కాలేజీలు ఉన్నాయి శ్రీ వెంకటేశ్వరలో 34 కాలేజీలు ఉస్మానియాలో 73 కాలేజీలు ఉన్నాయి కాబట్టి యిప్పుడు మనం రెండింటిని చేయడానికి అవకాశం ఉంది కాని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీని రెండు యూనివర్సిటీలు చేయడానికి అవకాశం లేదు పెద్ద ఏరియాలో ఎక్కువ యిన్స్టిట్యూషన్సు ఉండడంవల్ల అన్ఏవీల్డీ అవుతుంది, చాలా కష్టం అవుతుంది కంట్రోలు చేయడం కష్టం అవుతుంది కనుక రెండు యూనివర్సిటీలు అదనంగా అడిగినాం అదీ కాకుండా యూ జీ సీ సహాయం కావాలంటే యూనివర్సిటీలు ఎక్కువ అవసరం అనే ఉద్దేశ్యంతో గుంటూరు పి జి సెంటరును వరంగల్లు పి జి సెంటరును యూనివర్సిటీలుగా చేయాలని కోరడం జరిగింది ప్రయత్నం చేస్తున్నాం ఎంత త్వరలో అయితే అంత త్వరలో రెండు యూనివర్సిటీలు ఏర్పాటు అవుతాయి ఉమెన్స్ ఎడ్యుకేషను గురించి కూడా వారు చెప్పారు వారికి ఎక్కువగా ప్రోత్సాహం యివ్వాలనే ఉద్దేశ్యంతోనే ప్రయత్నాలు జరుగుతున్నాయి రెండు కాలేజీలు ఈ సంవత్సరం పెడుతున్నాం వాటికి కావలసిన హోం సైన్స్ యింట్రడ్యూస్ చేయాలి ఉమెన్స్ ఎడ్యుకేషన్లో ఉన్నటువంటి యిన్స్టిట్యూషన్సు ఒక నిర్ణయం చేయడం జరిగింది అందుచేత గర్ల్స్ స్కూల్సులో గాని జూనియరు కాలేజీలలో గాని ప్రిఫరెన్సు యివ్వడం జరుగుతుంది రంగదాసుగారు చాలా ఉద్రేకంగా మాట్లాడారు ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు ఆరు సూత్రాల పథకంలో మొత్తం యూనివర్సిటీలలో ఒకే పద్ధతిలో సమానమైన అవకాశాలతో విద్యా విషయాలు ఉండాలని నిర్ణయం చేసుకోవడం జరిగింది ఆ పద్ధతిలోనే రాష్ట్రపతి ఉత్తరువులు యివ్వడం జరిగింది ఆంధ్రప్రదేశ్ సమైక్యతను కాపాడడానికి దానిని అందరూ

బలపరచి విద్యా విషయంలో నష్టం రాని పద్ధతిలో వ్యవహరించాలని సభ్యులందరిని ఈ సందర్భంలో కోరుతున్నాను పంచాయతీ వ్యవస్థనుంచి విద్యను తొలగించాలని కోరారు దానికి జవాబు చెప్పడం జరిగింది ఆనందాబాయిగారు ఎవాల్యుయేషను రిపోర్టు గురించి చెప్పారు ఎస్ సి ఇ ఆర్ టి వారు ఎవాల్యుయేషను చేస్తున్నారు వారు చెప్పినటువంటి విషయాలు చూస్తారని మనవిచేస్తున్నాను విజయవాడ స్టేడియం గురించి చెప్పారు తయారు చేసినవి కంప్లీటు చేయాలంటే డబ్బు ఎక్కువవుతుంది తరువాత డబ్బు ఉన్న పరిస్థితులలో సహకరిస్తాం ప్రీ-ప్రయిమరీ ఎడ్యుకేషనుకు ప్రిఫరెన్సు యివ్వడం లేదన్నారు ప్రీ-ప్రయిమరీ ఎడ్యుకేషనుకు ప్రిఫరెన్సు యివ్వవంసి ఉంది కొద్దిగా మాత్రం ఈ సంవత్సరం అలాట్ చేసుకుని వచ్చే సంవత్సరం ఎక్కువగా సహకరించి మేలు చేస్తాం తెలుగు అకాడమీ గురించి శ్రీరామమూర్తిగారు మాట్లాడారు తెలుగు అకాడమీలో పుస్తకాలు హెచ్చు ఖరీదు అన్నారు కొన్ని ఇంగ్లీషు పుస్తకాలు తెలుగు పుస్తకాల కంటె హెచ్చు ఖరీదున్నవి ఉన్నాయి అది కాస్టునుబట్టి ఉంటుంది తప్ప వేరే ఏమీ కాదు లక్ష రూపాయలు డిక్షనరీ ట్రాన్స్‌లేషనుకు పెట్టారు యింతవరకు ఏమైనదన్నారు పరిశీలనలో ఉంది అది చేసిన తరువాత డిక్షనరీలో ఏమయినా మార్పులు చేయవలసిన అవసరం ఉంటే దానికి లగిన చర్యలు తీసుకుంటారు

శ్రీ వి శ్రీకృష్ణ —విషయం అది కాదు లక్ష రూపాయలు ఖర్చు పెట్టి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంవారు ఒక డిక్షనరీ తయారు చేశారు రెడీగా ఉంది దానిని ఆపేసి క్రొత్తగా మళ్లీ వ్రాయించడానికి కమిటీ వేశారు అది మంత్రిగారు యిన్‌గ్రేటు చేశారని వార్త వచ్చింది అసలు ఎందుకు వడిలి పెట్టారు?

శ్రీ ఎం వి కృష్ణారావు —అది ఎంక్వయిరీ చేస్తున్నాం చేసిన తరువాత చూస్తాము బడ్జెటు యిప్పటికి 96 కోట్లకు పైగా ఈ సంవత్సరం ఉంది దానిని పెంచాలని కోరడం జరిగింది బడ్జెటు మొత్తం అంతా ఎడ్యుకేషనుకు వెళ్ళి పోతుంది అని చెప్పేటటువంటి వాదన ఉంది ఎడ్యుకేషనుకు ఎంత ఖర్చు పెట్టినప్పటికి దానివల్ల నష్టంలేదు చిన్నచిన్న కార్యక్రమాల్లో కనిపించినట్లు రిజల్ట్స్ డైరెక్టుగా ఎడ్యుకేషనులో కనిపించదు ఇన్‌డైరెక్టుగా వచ్చే ఫలితమే డబ్బు ఎంత ఎక్కువగా ఖర్చుపెడితే దేశంలో విద్య ఎంత ఎక్కువ అభివృద్ధి అయితే అంత ఫలితం ఉంది దానిని పెంచాల్సిన అవసరం ఉంది ఫైనాన్సు డిపార్టుమెంటువారు సహకరిస్తే వచ్చే సంవత్సరం చాల ప్రాబ్లెమ్సు సాల్వు చేసుకోవలసి ఉన్నది దాని గురించి కూడా పరిశీలన చేస్తాం

శ్రీమతి టి ఎన్ అనసూయమ్మ —సాహిత్య అకాడమీ మంచి పుస్తకాలను ఒక రూపాయికి యిస్తున్నారు అలాగే తెలుగు అకాడమీ ఎందుకు చేయకూడదు

శ్రీ ఎం వి కృష్ణారావు —మనకు కావలసిన పాఠ్య పుస్తకాలను తయారు చేయడానికి ఎక్కువ పని చేస్తున్నారు కొన్ని యితర కార్యక్రమాలు తేకవ్ చేస్తున్నారు, మీరు చెప్పిన సూచన తరువాత పరిశీలన చేస్తాం డాక్టర్ డీన్‌గారు మాట్లాడుతూ గుంటూరులో ఉర్దు ప్రైయిమింగు స్కూలును రివైవ్ చేయాలన్నారు

ఉర్దు టీచర్సు లేరు కాబట్టి రిపైర్ చెయ్యాలన్నారు ఉర్దు గురించి మరికొంతమంది చెప్పారు త్వరలోనే ఉర్దు మాట్లాడేటటువంటి వాళ్ళని నియమిస్తామని కొంతమంది ముఖ్యులన్నారు, వారిని పిలిచి ఉర్దు డెవలప్‌మెంటు కొరకు ఏ కార్యక్రమాలు చేయాలనే దాన్ని గురించి సమావేశపరచి దిస్కస్ చేస్తామని మనవిచేస్తున్నాను సీతారామయ్యగారు ఎయిడ్ లేకుండా ప్రొద్దుటూరులో ప్రైమరీ స్కూల్సు పెట్టాలన్నారు ఎయిడు లేకుండా పర్మిషను యివ్వడానికి అభ్యంతరం ఉండకపోవచ్చు వెంకటేశంగారు జాబ్-ఓరియెంటెడ్ కోర్సు పెట్టాలని ఒకరికి విద్యార్థులను అనెంప్లాయిడ్ యూత్‌గా తయారుచేస్తే ఏమి లాభమని చెప్పారు అది కూడా ఆలోచన చేస్తున్నాం, ఏ విధముగా జాబ్-ఓరియెంటెడ్ కోర్సెస్ పెట్టాలనేది ప్రైమరీ సెకండరీ లెవెల్ విడదీసిపెట్టి ఇంటర్మీడియేట్ లెవెల్‌లో టూ యియర్స్ కోర్సును త్రీయర్స్ జాబ్-ఓరియెంటెడ్ కోర్సుగా రన్ పెట్టు చేస్తే బాగుంటుందనే ఆలోచన ఉంది దానిని గురించి పరిశీలన చేస్తున్నాం తరువాత శాంతాబాయిగారు హైదరాబాదులో సంగీత కళాశాల సరిగా రన్ కావడం లేదన్నారు దానిగురించి మాస్తాము ప్రైమరీ స్కూల్సు విషయాలు చెప్పారు అవి చిన్నచిన్న విషయాలు, దానికి సంబంధించిన అధికారులతో చెబుతున్నాను టెక్స్‌ట్‌బుక్సు ప్రతి సంవత్సరం మారుస్తున్నారు మాంకుండా కొంతకాల ఉండాలని జనార్ధనరెడ్డిగారు చెప్పారు తప్పనిసరిగా ప్రతి సంవత్సరం మార్చాల్సిన అవసరం లేదు మూడు సంవత్సరాలు 5 సంవత్సరాలు పెట్టి చేస్తే అన్ని విధాల సౌకర్యంగా ఉంటుంది తప్పనిసరిగా పరిశీలన చేస్తామని మనవిచేస్తున్నాను

మిడ్ డే మీల్స్‌ని గురించి నారాయణరెడ్డిగారు చెప్పారు దానికి సంబంధించిన 1-00 p m
ఒక ఫ్యాక్టరీ నాచారం దగ్గర ఏర్పాటవుతున్నది మిస్ యూజ్ జరగకుండా ప్యాకెట్స్ పంపిస్తే పిల్లలకు యివ్వడానికి అవకాశము వుంటుందని మనవిచేస్తున్నాను టీచర్సుకు జీతాలు యివ్వడము లేదని శ్రీమతి ఈశ్వరీబాయిగారు చెప్పారు ఇండివిడ్యువల్ కెసుసు ఏమైనా వుంటే తప్పనిసరిగా చూస్తాము అంబేద్కర్ కాలేజీని క్లోజ్ చెశారని అన్నారు క్లోజ్ చేయలేదు 1, 2 రోజులు శలవిచ్చినట్లు వున్నారు ఎంక్వయిరీ చేయమన్నాము

శ్రీమతి జె ఈశ్వరీబాయి —క్లోజ్ చేశారు అధ్యక్ష

శ్రీ యమ్ వి కృష్ణారావు —3వ తారీకున ఓపెన్ చేస్తారు ఎయిడ్ అవసరము లేకుండానే కాలేజీ కావాలని అడిగారు ఎయిడ్ యివ్వడము లేదు ఉమెన్ ఎడ్యుకేషనుకి ఇంపార్టెన్స్ యివ్వాలని అన్నారు గవర్నమెంటు ఆ ఉద్దేశ్యముతో వున్నదని మనవిచేస్తున్నాను షెడ్యూల్డు క్యాస్టు పిల్లలనుంచి డబ్బు వసూలు చేస్తున్నారని అన్నారు వసూలు చేయడానికి వీలులేదు ఆటువంటిది వుంటే వారికి రిఫండ్ యిచ్చే ఏర్పాటు చేస్తాము తలిదండ్రులు బాధ్యత వహించాలని సూర్యనారాయణగారు చెప్పిన పాయింటుతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను ప్రతి విద్యాలయములోను తలిదండ్రుల పార్టిసిపేషను ఎట్లా వుండాలని ప్రభుత్వము ఆలోచన చేస్తున్నది అక్కడున్న పెద్దలు, టీచర్సు అందరూ కలిసి విద్యాలయాలను సక్రమముగా నడిపించడానికి ప్రయత్నము చేస్తాము పిఠాపురంలో కాలేజి కావాలని వారు చెప్పారు కొత్తపేటలో కాలేజి కావాలని ఒకరు చెప్పారు కొత్త కాలేజీలను

ప్రభుత్వము పెట్టే పరిస్థితిలో లేదు ఇప్పుడున్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఎక్కువ కాలేజీలను పెట్టుకొనడము కంటె వున్న కాలేజీలలోనే వసతులను ఎక్కువ చేసుకొనడము మంచిది జూనియర్ కాలేజీలలో ఏ వసతులు లేవు డిగ్రీ కాలేజీలలో లేవు నిర్మల్‌లోని సైన్స్ స్టూడెంట్సు నిజామాబాదు వచ్చి ప్రాక్టికల్స్ చేసుకొనే పరిస్థితి వుంది ఎకామొడేషన్ ఫర్నిచర్, ఎక్విప్‌మెంటు ఏమీ లేకుండా కాలేజీలు పెడితే పిల్లలకు చదువు రాదు అందువల్ల ఉన్న కాలేజీలలోనే వసతులను ఏర్పాటు చేయడానికి ప్రయత్నము చేయాలి ఇవి పూర్తి అయిన తరువాత కొత్త కాలేజీలను పెట్టే ఆలోచన చేద్దామని మనవిచేస్తున్నాను మూర్తిరాజుగారు చాల పాఠశాలలు రన్ చేస్తున్నారు ఎయిడెడ్ స్కూల్స్‌కి, కాలేజీలకు గ్రాంటు అయినా యివ్వండి. లేకపోతే ప్రభుత్వమే తీసుకొవాలని చెప్పారు అన్ని ఎయిడెడ్ స్కూల్స్‌కి కాలేజీలకు గ్రాంట్స్ యివ్వాలంటే చాల డబ్బు కావలసి వస్తుంది పూర్తి గ్రాంట్స్ యివ్వాలంటే 10 కోట్ల రూపాయలు అయినా కావలసి వుంటుంది అట్లా యిచ్చే పరిస్థితిలో ప్రభుత్వము లేదు చాల కష్టముగా నడుపుతున్న పాఠశాలల కాలేజీల పరిస్థితులను, అవసరాలను బట్టి కొంత సహాయము చేయడము జరుగుతున్నది ఎవరో దయాదాక్షిణ్యాలమీద యివ్వడమనేది కాకుండా సక్రమమైన పద్ధతిలో యివ్వాలని పరిశీలన చేస్తున్నాము డిపార్టుమెంటు లెవెల్‌లో కమిటీ ఏర్పాటు చేసి ఎవరియొక్క ఆరోపణలు దీనిపైన రాకుండా ఎయిడ్ యివ్వడానికి ప్రయత్నము చేస్తున్నాము

శ్రీ వంకా సత్యనారాయణ —మూర్తిరాజుగారు 80 స్కూల్స్‌ని రన్ చేస్తున్నారు ఆ స్కూల్స్ అన్నీ సక్రమముగా పనిచేయడానికి గ్రాంట్స్ యివ్వాలని వారిమీద ఎలిగేషన్స్ రెయిజ్ చేశారు దానికి ఏమి చెబుతారు ?

శ్రీ యమ్ వి కృష్ణారావు —ఈ మధ్య ప్రైవేటు మేనేజిమెంటుకు సంబంధించినవారిని పిలిచి మాట్లాడినపుడు "మేము తినివేశాము, మోసము చేస్తున్నాము అని అంటున్నారు అట్లా కాకుండా ఒక కమిటీని వేయండి" అని వారు సూచించారు దానిలో ప్రభుత్వ ప్రతినిధులు, ప్రైవేటు మేనేజిమెంటు ప్రతినిధులు వుండాలని కోరారు

శ్రీ వి శ్రీకృష్ణ —లెజిస్లేటర్సుని కూడ వేయండి

శ్రీ వంకా సత్యనారాయణ —అక్కడ వారు ధాన్యపు బస్తాలను తీసుకొంటూ

శ్రీ యమ్ వి కృష్ణారావు —ఆ మీటింగ్‌లో కమిటీ వేయాలని వారు అడిగారు వారికి కూడ రిప్రజెంటేషను యివ్వాలని అన్నారు ఎయిడెడ్ కాలేజీల మేనేజిమెంటు అసోసియేషను ఒకటి వుంది వారికి కూడ రిప్రజెంటేషను యిస్తే ప్రతి కాలేజీ ఎట్లా వుంది అనేది చూద్దామని కోరడము జరిగింది ఇంకా కమిటీని వేయలేదు ప్రైవేటు మేనేజిమెంట్సు అన్నీ అట్లా వున్నవని భావించడం న్యాయం కాదు నేనుకూడ కొన్ని ఇన్‌స్టిట్యూషన్స్ చూడడము జరిగింది బాగానే పని చేస్తున్నవి గవర్నమెంటు కాలేజలకంటే బాగానే పనిచేస్తున్నవని చెప్పడానికి అభ్యంతరం లేదు. లోటుపాట్లు ఉండవచ్చు

శ్రీ సి వి కె రావు –ప్రైవేటు మేనేజ్‌మెంటు క్రింద వున్నవి కొద్దిగా వున్నవి

శ్రీ ఏంకా సత్యనారాయణ –నేను దివాలా తీస్తున్నాను 60 స్కూల్సు నాచెతిలో వున్నవి గ్రాంట్స్ సక్రమంగా యివ్వాలా ఇవ్వక్కరలేదా, ఇవ్వకపోతే స్కూల్సు ఎట్లా పనిచేస్తాయో చెప్పాలని అడిగారుకదా

శ్రీ యం వి కృష్ణారావు –పరిశీలన చేస్తాము

శ్రీ సి వి కె రావు –ప్రభుత్వము ఎందుకు టేక్ ఒవరు చేయరాదు?

శ్రీ యం వి కృష్ణారావు –ఎట్లా కుదురుతుంది?

Sri C V K Rao —Why does not the Government take them over? They have become rotten institutions When a private man is able to manage, why is it that the Government is so incompetent to manage?

శ్రీ వి శ్రీకృష్ణ –30 లక్షల రూపాయలు కన్‌సీడ్ చేసేముందు ఎంక్వయిరీ చేయాలి ఆ ఎంక్వయిరీ కమిటీలో లెజిస్లేటర్సునుకూడ వేస్తారా లేదా?

శ్రీ యం వి కృష్ణారావు –పరిశీలన చేస్తాము ప్రైవేటు మానేజిమెంట్సు వారేవచ్చి వారిపైన వున్న నిందారోపణలను క్లియర్ చేయడానికి కమిటీ వేయాలని వారే అడిగారు వారికికూడ రిప్రజెంటేషన్ యివ్వాలని అడిగారు పరిశీలన చేస్తాము ఎయిడెడ్ స్కూల్సుకి కాలేజీలకు గ్రాంట్స్ యివ్వడానికి క్రమబద్ధము వేసి ఒక కార్యక్రమాన్ని రూపొందిస్తాము సంస్కృత యూనివర్శిటీని యు జి సి వారు ఒప్పుకొనకపోతే ఏమి, ఎందుకు పెట్టకూడదు అన్నారు వారు ఒప్పుకొనకుండా సెక్సిక్ యూనివర్శిటీని పెట్టాము ఎందుకు వారు ఒప్పుకొనలేదు, ఏమి పరిస్థితి అని ఆందోళన పడుతున్నాము వారు ఒప్పుకోక పోయినప్పటికి సంస్కృత యూనివర్శిటీని పెట్టాలంటే సాధ్యపడదు వారిని ఒప్పించడానికి ప్రయత్నము చేయాలి యు జి సి కి సంబంధము లేకుండా డెవలప్ చేయడం కష్టమవుతుంది ఒక ఇన్‌స్టిట్యూటును డెవలప్‌చేసి ఇప్పడున్న సంస్కృత కాలేజీలను దానికి అఫిలియేట్‌చేసి దానిద్వారా ఏమైనా చేయడానికి వీలుంటుందేమో అని పరిశీలన చేస్తున్నాము, మైనారిటీస్ లాంగ్వేజస్ గురించి మనము చాలా చేస్తున్నాము ఉరుదూ గురించి చెప్పారు 28 ఉరుదూ పారశాలలున్నవి కన్నడ పారశాలలు 93, హిందీ పారశాలలు 105, గుజరాతీ 4, మరారీ 308 ఇట్లా మైనారిటీ లాంగ్వేజస్‌కి రక్షణ ఏర్పాటు చేస్తున్నాము వారికి కావలసిన సహాయమును ప్రభుత్వము చేస్తున్నది ఉర్దూకుకూడ తప్పనిసరిగా సహాయపడాలనే ఉద్దేశంలోనే ప్రభుత్వం వుంది ఉర్దూను తీసేస్తాం, పారశాలలను తీసేస్తాం అనేమాట నిజంకాదు కాని మినిమం స్టూడెంట్స్ సంఖ్య 15 వుండాలని చెప్పడం జరిగింది 15 మంది పిల్లలుకూడా లేకపోతే స్కూలు నడపడం కష్టం అవుతుంది నలుగురు పిల్లలు వుంటే స్కూలు నడపడం సాధ్యంకాదు మైనారిటి లాంగ్వేజెస్‌ను ఇగ్నోర్ చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని మనవిచేస్తున్నాను 1-10 p m

Sri Syed Hasan Regarding Urdu what is happening is that in spite of growth of population so many students are not getting admissions, they are anxious to get admissions

శ్రీ యం వి కృష్ణారావు —ఉర్దూ డెవలప్‌మెంట్‌కోసం మేము ప్రత్యేకంగా కార్యక్రమాన్ని రూపొందిస్తున్నాము దానికి సంబంధించి లెజిస్లేటర్స్‌ను త్వరలోనే సంప్రదిస్తామని మనవిచేస్తున్నాను 800 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టాము దాని ఎంత డెవలప్ అయింది అంతా మిస్ యూజ్ జరుగుతున్నది ఎడ్మినిస్ట్రేషన్ సరిగా జరగడంలేదని శ్రీరాములుగారు చెప్పారు మన స్టేటులోవున్న పాఠశాలల సంఖ్య ఉపాధ్యాయుల సంఖ్య చూస్తే ఎంత ఖర్చు అవుతున్నదో మనకు తెలుస్తుంది కొన్ని వేల పాఠశాలలు, కొన్ని లక్షల మంది ఉపాధ్యాయులు మెయిన్ టెయిన్ కావడానికి కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది వీలైనంతవరకు ఎడ్యుకేషన్‌ను సక్రమమైన పద్ధతిలో నడిపుకోవాలని వారు సూచించారు ప్రాపర్టివల్ల ఎడ్యుకేషన్‌కు ఇబ్బంది కలుగుతున్నది టీచర్స్‌లో పూర్ క్వాలిటి వుందని చెప్పారు ఆసక్తి తక్కువగా వుండేవారు కూడా వుండవచ్చు ముందుగా విద్యార్థులయందు ఆసక్తి కలుగచేయాలి ఇదివరకటి క్వాలిటికంటే ఇప్పుడు పెంచుకోవలసిన అవసరం వుంది ఎడ్మినిస్ట్రేషన్ కూడా స్ట్రీమ్‌లైన్ చేయవలసివుంది

Sri A Sriramulu —After all the whole thing depends upon that, the entire object of education is to make our people literate

శ్రీ ఎం వి కృష్ణారావు —ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ నుండి పైకి వచ్చేటప్పటికి కొంతమంది డ్రాప్ అవుతున్నారు ఒకటవ తరగతిలో 100 మంది వుంటే 5వ తరగతికి వచ్చేటప్పటికి 60 మంది కూడ మిగలడంలేదు ఎడ్యుకేషనుకు ఎంత ఖర్చు పెడుతున్నా ఒక్కప్రక్క ఉపాధ్యాయులు రామ జీతాలను పెంచాలని కోరుతున్నారు విద్యార్థులు స్పెషల్ ఫీజులు తీసివేయాలని అంటున్నారు తల్లితండ్రులు కళాశాలల్లో వసతులు లేవని అంటున్నారు వీటన్నిటికి డబ్బు ఎక్కడ్నుంచి తీసుకురావాలి? ఒక్క ఉపాధ్యాయుల కోర్కెను మన్నించాలంటే 20 కోట్ల రూపాయిలు అయినా కావాలి ఎయిడెడ్ పాఠశాలలకు గ్రాంటు ఇవ్వాలంటే 50 కోట్లు అయినా కావాలి ఉన్న వసతులను ఇంకా పెంచాలి. ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేసేట్లు చూడాలి ఇవన్నీ మేము పరిశీలిస్తున్నాము శ్రీరాములుగారు చక్కని సూచనలు చేశారు వాటిని అమలుచేయడానికి ప్రయత్నిస్తాము వారు కొన్ని పెస్టు బుక్స్ రిఫర్ చేశారు వాటిని నాకు అందచేస్తే కరెక్ట్ చేయిస్తాను ఎడల్టు ఎడ్యుకేషన్ విషయములో తప్పక శ్రద్ధ తీసుకోవలసి వుంది దీనికి ఈ సంవత్సరము 5 లక్షల రూపాయిలు ఆదనంగా కేటాయించడము జరిగింది

గౌరవసభ్యులు విజయశిఖామణిగారు త్రి లాంగ్వేజ్ ఫార్ములా గురించిమాట్లాడారు తెలుగు, హిందీ, ఇంగ్లీషు, ఒకటి రీజినల్ లాంగ్వేజ్, ఒకటి నేషనల్ లాంగ్వేజ్ ఒకటి ఫారిన్ లాంగ్వేజ్ ఇవి ఉండాలని మనం అనుకున్నాం తెలుగు మీడియం పెట్టటం వల్ల ఇంగ్లీష్ మీడియమ్ దెబ్బ తిన్నది, ఇతర ప్రాంతాలకు ఉద్యోగాలకు వెళ్ళే అవకాశము లేకుండా పోతున్నదని చెప్పారు విద్యార్థులు. కొన్ని సంస్థలు, రిప్రజెంట్ చేయడము జరిగింది ఏ విధముగా ఇంగ్లీష్ మీడియమ్‌కు హెచ్చు అవకాశాలు ఇవ్వాలనేది పరిశీలిస్తున్నాము తెలుగు మీడియమ్‌కు ఇబ్బంది కలుగకుండా ఇంగ్లీష్ మీడియమ్‌ను ఎలా ప్రోత్సహించాలనేది పరిశీలిస్తాము

పెరుకురామనాయుడుగారు ఫ్రీ ఎడ్యుకేషన్ కావాలని చెప్పారు ఎస్ ఎస్ ఎల్ సి వరకూ ఫ్రీ ఎడ్యుకేషన్ వుంది 5 వ క్లాసు వరకు కంపల్సరీ ఎడ్యుకేషన్ ఉంది కాని దానిని సరిగా అమలు చేయలేని పరిస్థితిలో వున్నాము ఎస్ ఎస్ ఎల్ సి వరకు కంపల్సరీ అంటే ఎంతవరకూ అమలు జరుపుతామనేది ఆలోచించాలి ముందు గట్టిగా 3 వ క్లాసువరకు అమలు జరపాలి స్పోర్ట్సుకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు మేమూ అదే ఉద్దేశంలో వున్నాము గిరిజనులలో విద్యాభివృద్ధి కల్గించాలని చెప్పారు ఆశ్రమ స్కూల్స్ పెట్టాము వారికే గాక ఫిషర్‌మెన్ వడ్డి మొదలైన పిల్లలకు కూడా విద్యా సౌకర్యాలు ఎక్కువ చేయడానికి కృషి చేస్తున్నాము

అసిఫ్ పాషగారు డొనేషన్స్ గురించి చెప్పారు విద్యార్థులను ఎడ్మిట్ చేసుకొనే సంవత్సరంలో ప్రభుత్వం నుండి ఎయిడ్ తీసుకునె పాఠశాలలు కాని కళాశాలలు కాని డొనేషన్ తీసుకోకూడదని అలా తీసుకున్నట్లుగా తెలిస్తే ఎయిడ్ ఆపివేస్తామని ఉత్తర్వులు ఇవ్వటం జరిగింది సర్ ప్రైజ్ చెక్ చేయడానికి చర్యలు తీసుకోవడం కూడా జరిగింది

శ్రీనివాసులు రెడ్డిగారు ఓటింగ్ విషయం చెప్పారు ఆది మనది కాదు, ఎలక్షన్ కమీషన్‌కు సంబంధించిన విషయం, 1964 కు పూర్వం వున్న ఎరియర్స్ గురించి 1974 లో చెబితే నేను ఏమి సమాధానం చెప్పగలను : ఎడ్యుకేషన్ సెస్ సమితులకు ఇవ్వకుండా డి ఇ వోలకు ఎందుకు ఇస్తున్నామన్నారు సమితులకు ఇచ్చినప్పుడు ఎలిగేషన్స్ వస్తే డి ఇ వో లకు ఇవ్వడం జరుగుతున్నది

మునిసిపల్ పాఠశాలల గురించి చాలామంది చెప్పారు వాటిని ప్రభుత్వం తీసుకోవాలంటే 2 కోట్ల పైచిల్లర అవుతుంది ఇన్ ప్రిన్సిపుల్ తీసుకోవడం అవసరమని అంగీకరించాము, ఆర్థికపరిస్థితి మెరుగు కాగానే వాటిని తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను ఇప్పటికే చాలామంది ఉపాధ్యాయులు వున్నారు, ట్రయినింగ్ స్కూల్స్ ఎందుకు పెడుతున్నారు అని అడిగారు ఎక్కడ ఉపాధ్యాయులు అవసరంగా వున్నారో ఆ జిల్లాలలో మాత్రమే పెడుతున్నాము ఈ సంవత్సరం రిపోర్టు బట్టి చూస్తే వచ్చే సంవత్సరం ఎక్కువ మందిని రిక్రూట్ చేసే అవకాశం వుంది కనుక వారికి ట్రెయినింగ్ ఇవ్వవలసిన అవసరం వుంది యూత్ సర్వీస్‌కు పెట్టే ఖర్చు బదులు ఆ 12 వేలరూపాయలతో ఒక టాంక్ తయారవుతుంది, యూత్ సర్వీస్‌కు ఎందుకు ఖర్చు అని కొందరు చెప్పడం జరిగింది పనిపై ఆసక్తి కల్గించడానికి, సర్వీస్ మోటో వారిలో కలుగచేయడానికి ఇది చేసింది కేవలం ఎడ్యుకేషన్ మాత్రమే గాక సోషల్ సర్వీస్ యందు కూడా ఆసక్తి కల్గించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం దీనిని ప్రోత్సహించడం జరుగుతున్నది

శ్రీ వంకా సత్యనారాయణ — జిల్లా పరిషత్తు చైర్మన్ ఎలక్షన్స్‌లో టీచర్సును ప్రభుత్వము యొక్క డైరెక్షనుకు విరుద్ధంగా ఓట్లు అడగడం దాని గురించి ఏమి చేయబోతున్నారు కృష్ణా జిల్లాలో జరుగుతున్నది 1-20 p.m

శ్రీ యం వి కృష్ణారావు — ఎక్కడైనా ఓట్లు అడగడం అంటే ఎవరెవరినో అడుగుతారు, దాని గురించి మనము ఏమి చేస్తాము.

శ్రీ వి శ్రీకృష్ణ — 1-8-1974 నుండి ట్రాన్స్‌ఫర్స్ ఏమి ఎఫెక్టు కాకూడదు, కాని అక్కడ వారిని బెదిరిస్తున్నారు, దాని గురించి ఏమి చర్యలు తీసుకుంటున్నారు

శ్రీ వెంకా సత్యనారాయణ — కనీసం ప్రభుత్వము, ప్రభుత్వ ఆర్డర్సును అమలు చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటుంది ?

శ్రీ యం వి కృష్ణారావు — హైకోర్టు స్టే వచ్చింది మేము అమలుపరచాలనే వుద్దేశముతోనే యిచ్చాము అలా అమలు పరచకపోతే ఏమి చేసేది తరువాత తెలిసేది యీ లోపల హైకోర్టు స్టే వచ్చింది మనము ఏమిచేస్తాము పోతే అధ్యక్ష గౌరవ సభ్యులు చాలా సూచనలు చేశారు, చాలా సంతోషం ఏడెడ్ పాఠశాలల్లో జీతాలు సరిగా యివ్వడం లేదని చెప్పారు, ఎక్కడైనా అటువంటి కంప్లెయింట్సు వుంటే తప్పనిసరిగా డైరక్టుగా డి ఇ ఓ చేత యిప్పిస్తున్నాము యిప్పుడు ఒక గౌరవసభ్యులు ఒకటి తీసుకువస్తే డి ఇ ఓ చేత యిప్పించమని చెప్పడం జరిగింది అటువంటివి ఏమైనా వుంటే తెలియజేయండి తప్పనిసరిగా డి ఇ ఓ చేత యిప్పించే ఏర్పాటు చేస్తామని మనవిచేస్తున్నాను గౌరవసభ్యులు విద్యా విషయములో ఆసక్తి చూపించి అనేక సూచనలు యిచ్చినందుకు ధన్యవాదాలు అర్పిస్తూ యీ డిమాండును అంగీకరించ వలసిందిగా కోరుతున్నాను

Sri Syed Hasan — Have you got any answer for doing away with Osmania Matric examination ?

శ్రీ యం నాగిరెడ్డి — కృష్ణా జిల్లా పరిషత్తు చైర్మన్‌ను తిరగకుండా 4 రోజులు అయినా చేస్తారా ? సంతకాలు పెట్టిస్తున్నారు, బలవంతం చేస్తున్నారు

శ్రీ జె వెంగళరావు — మనిషి తిరగకుండా ప్రభుత్వం ఎట్లా అడ్డం వస్తుంది

Mr Speaker —The question is

To the reduce the allotment of Rs 86,27,98,200 for Education by Rs 100

For the failure in giving adequate protection to the employment of the staff in the Satyamma Narasimha Rao College in Hyderabad after its closure

The motion was negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 96,27,98,200 for Education by Rs 100

For the failure in coming to the rescue of the teaching and non-teaching staff of the various colleges whether the managements took vindicative measures against them in the recent period

The motion was negatived

Sri V Srikrishna pressed for a division The House divided

(Ayes 16, Noes 91 Neutrals Nil)

The motion was negtived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 96,27,98,200 for Education by Rs 100

For the delay in taking over schools under the Municipality by the education Department

To reduce the allotment of Rs 96,27,98,200 for Education by Rs 100

Delay in taking over private educational institutions by the Government and bringing under a single control and management.

The motions were negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 96,27,98,900 for Education by Rs 100

నిరక్షరాస్యతను రూపుమాపేందుకు తగు చర్యలు తీసుకోనందుకు

(2) ప్రాథమిక, సెకండరీ మరియు కాలేజీలను తగినన్ని ప్రారంభించనందులకు

(3) ప్రయివేటు పాఠశాలల యజమానులు డొనేషన్ల పేరుతో విద్యార్థుల నుండి వసూలుచేస్తున్న విధానాన్ని అరికట్టనందులకు

(4) ఉచిత విద్యాసౌకర్యమును కల్గించనందులకు

(5) మునిసిపాలిటీలు, పంచాయతీరాజ్ సంస్థల క్రిందనూ పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సక్రమంగా వేతనాలు చెల్లించుటలో విఫలత చెందుతున్నందులకు

(6) గుంటూరులోనూ, వరంగల్లులోనూ, యూనివర్సిటీలు ప్రారంభించనందుకు

(7) వృత్తివిద్యలకు సంబంధించిన పాలిటెక్నిక్ స్కూళ్ళలోనూ, కాలేజీల్లోనూ విద్యార్థులకు తగినన్ని సీట్లనుఇచ్చుటలో విఫలత చెందుతున్నందులకు

(8) జీవితావసర వస్తువుల ధరల పెంపుదలవల్ల విద్యార్థులకు భోజనఖర్చులు పెరుగుచున్నందున, ప్రతికాలేజీకి అనుబంధంగా ఒక బోర్డింగు హోస్టలును ప్రభుత్వ బాధ్యతతో ప్రారంభించి సరసమైన రేట్లను విద్యార్థులకు భోజన సదుపాయములు కల్గించుటకు పూనుకోనందులకు

The motion was negatived

Sri V Srikrishna pressed for a division Ths House divided (Ayes 16, Noes-91, Netruals Nil)

The motion was negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 96,27,98,200 for Education by Rs 100

ఐ ఎ ఎస్, ఐ పి ఎస్ సెలక్షన్లలో మన రాష్ట్రానికి చెందినవారు చాలా తక్కువగా వుంటున్నప్పటికి తగు ట్రెయినింగు నిచ్చి ఎక్కువ మందిని సెలక్టు అగుటకు ప్రభుత్వం తను విద్యావకాశములు కల్పించనందుకు

To reduce the allotment of Rs 96,27,98,400 for Education by Rs 100

To focuss attention to the failure of the ducation at the pa, -roots,

To reduce the allo'ment of Rs, 96,27,98 200 for Education ey Rs 100

నిర్బంధ ప్రాథమిక విద్య ప్రవే పెట్టుటలో ప్రభుత్వముఅనుసరిస్తున్నజాగుకు నిరసనగా—

To reduc the allotment of Rs 96,27,98,200 for Education by Rs 100

Failure of the Government to provide a socialist orientation the curriculam in educational institutions

To reduce the allotment of Rs 96,27,98 200 for Education by Rs 100

To criticise the Govt for its indifference in not rectifying distortions, half truths in nationalised text books

To reduce the allotment of Rs 96,27,98,200 for Education by Rs 100

Since the Government have not taken stops to get the BSc degree college started under Kakatiya Medical Association at Warangal

The Motions were negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 96,27,98,000 for Education by Rs 100

Since the Govt have not taken steps to open single teachers schools in the Tribal area of Narsampet t luk like Poonugonda, Marrigudem, Kamaram, Mahadavinigoodem etc where such school are not in existence

The Motion was neg tived

Mr Speaker,—The question is

To reduce the allotment of Rs 96,27,98,100 for Education by Rs 100

To abolish the anarchy in education system and make entire education free to citizens

The Motion was negatived

Sri C V K Rao Pressed for a division The House divided Ayes 15 (Noes 92, Neutrals Nil)

The Motion was negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 96,27,98,200 for Education by Rs 10$_0$

For failure to abolish private managements in Educational institutions

The motion was negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 96,27,98,200 for Education by Rs 100

To stress the need to review the outdated education policy and introduce education system keeping the modern trends in view

To stress the need to immediately recognize Urdu as the second reginal language of the State

The motions were negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 96,27,98,200 for Education by Rs 100

Opening of schools

To reduce the allotment of Rs 96,27,98,200 for Education by Rs 100

For the failure on the part of the Government to introduce job oriented courses at the level of secondary and college education

To reduce the allotment of Rs 96,27,98 200 for Education by Rs 100

For the failure on the part of the Govt to bring the level of primary and secondary education in Telangana region on par with Andhra region

The Motions were negatived,

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 96,27 98,200 for Education by Rs 100

Admissions in colleges

To reduce the allotment of Rs 96,27 98,200 for Education by Rs 100

For the failure on the part of the Government to take measures in establishing central University as envisaged in six point plan

The motions were negatived

Mr Speaker — The question is

"That the Government be granted a sum not exceeding Rs 96 27,98,200 under Demand No XX – Education"

The Motion was adopted

The House then adjourned till 8-30 a m. on Wednesday, the 3rd July, 1974 1-30 p m